# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 10-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:115 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఉత్తర కొరియాతో సయోధ్య..

తన ప్రత్యర్థి ఉత్తర కొరియాతో సంబంధాలను మెరుగుపరుచుకునేలా దక్షిణ కొరియా కీలకమైన చర్య చేపట్టింది. ఈ ఏడాది సముద్రంలో రక్షించిన ఆరుగురు ఉత్తర కొరియా పౌరులను సురక్షితంగా వారి స్వదేశానికి తిరిగి పంపినట్లు దక్షిణ కొరియా యూనిఫికేషన్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.వారిని దక్షిణ కొరియా అధికారులు రక్షించి అదుపులోకి తీసుకున్నారు.

### లండన్‌లో వాగ్నర్ విధ్వంసం...

ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా, తన శత్రువులకు సహాయం చేసే వారిని లక్ష్యంగా చేసుకుని బ్రిటన్ గడ్డపైనే విధ్వంసానికి కుట్ర పన్నిన సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. రష్యాకు చెందిన కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూప్, కొందరు స్థానిక చిన్నపాటి నేరస్థులకు డబ్బు ఆశ చూపి లండన్‌లో ఓ గిడ్డంగికి నిప్పంటించినట్లు తేలింది. ఈ కేసులో ఐదుగురిని కోర్టు దోషులుగా నిర్ధారించింది.



02

# బీహార్‌లోను ఓట్ల చోరీ

- నితీశ్ కుమార్ పార్టీ తమకు అనుకూలమైన వారి ఓట్లు మాత్రమే జాబితాలో ఉండేలా మార్పులు చేస్తోంది
- ఓటర్ల జాబితాను పరిశీలిస్తే ఎన్నికలకు వారం రోజుల ముందు దాదాపు కోటి మంది కొత్త ఓటర్లను చేర్చినట్లు గుర్తింపు
- కొత్త ఓటర్లను చేర్చిన అన్ని నియోజకవర్గాల్లో భాజపా గెలుపొందింది
- రాజ్యాంగ విలువలను రక్షించాల్సిన ఎన్నికల కమిషన్.. తన బాధ్యతలు మరిచి భాజపా సూచనల మేరకు పని చేస్తోంది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

జూలై09,(నిజం చెపుతాం) బీహార్లో ప్రతిపక్షాల ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. మహారాష్ట్ర తరహాలో నితీశ్ కుమార్ పార్టీ తమకు అనుకూలమైన వారి ఓట్లు మాత్రమే జాబితాలో ఉండేలా మార్పులు చేస్తోందని విమర్శించారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేపట్టిన 'బిహార్ బంద్'లో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్సభకు, మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో ముందుగా ఇండియా కూటమికి మెజారిటీ ఉన్నట్లు పలు సర్వేలు వెల్లడించాయని రాహుల్ పేర్కొన్నారు.కానీ అనుకోనివిధంగా తాము ఆయా ఎన్నికల్లో ఓడిపోయామన్నారు. అనంతరం ఓటర్ల జాబితాను పరిశీలిస్తే ఎన్నికలకు వారం రోజుల ముందు దాదాపు కోటి మంది కొత్త ఓటర్లను చేర్చినట్లు గుర్తించామన్నారు. అలా కొత్త ఓటర్లను చేర్చిన అన్ని నియోజకవర్గాల్లో భాజపా గెలుపొందిందని ఆరోపించారు. బిహార్లోనూ అదే కుట్ర పన్నుతున్నారని అన్నారు

## ముగిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన

**హైదరాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రి**

- కేంద్ర మంత్రులు మాండవీయ, పీయూష్ గోయల్, జేపీ నడ్డాతో భేటీ
- జహీరాబాద్ స్మార్ట్‌సిటీ, వరంగల్ ఎయిర్‌పోర్ట్‌పై కీలక విజ్ఞప్తులు
- ఎరువుల సరఫరా, క్రీడల నిర్వహణపైనా కేంద్రానికి వినతులు



హైదరాబాద్,జూలై 09,(నిజంచెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ తిరిగి వచ్చారు. ఈ పర్యటనలో ఆయన రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపారు. పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర అవసరాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు.తన పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులు మన్‌సుఖ్ మాండవీయ, పీయూష్ గోయల్, జేపీ నడ్డాలతో వేర్వేరుగా సమావేశమయ్యారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో కీలకమైన జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. అదేవిధంగా వరంగల్‌లో విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రాజకీయ పార్టీలలో విభేదాలు గొడవలు సహజమే



- ప్రేమ్ సాగర్ రావుతో విభేదాలపై వివేక్ స్పందన
- జిల్లాకు ఎమ్మెల్యేనే రాజు అని వ్యాఖ్య
- అందరినీ కలుపుకుని ముందుకెళ్తామన్న వివేక్

జూలై09,(నిజం చెపుతాం) మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో తనకు విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న ప్రచారానికి రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తెరదించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయంపై స్పష్టత ఇచ్చారు. "జిల్లాకు ఎమ్మెల్యేనే రాజు. ఆ రాజుకు మంత్రులుగా మా సహాయం అవసరమైతే తప్పకుండా చేసి పెడతాం" అని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలలో గ్రూపులు, గొడవలు చాలా సాధారణమని, రాష్ట్రంలోని ప్రతి పార్టీలోనూ ఇలాంటివి ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో, "బీఆర్ఎస్‌లో కేటీఆర్, కవిత మధ్య గొడవలు లేవా?" అని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త నేతలందరినీ కలుపుకొని ముందుకు వెళ్తామని వివేక్ తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను మీనాక్షి నటరాజన్ గుర్తిస్తున్నారని, అందరికీ తగిన అవకాశాలు వస్తాయని భరోసా ఇచ్చారు.ఇదే సందర్భంగా ఆయన గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మంత్రులను కలవడానికి కూడా ప్రజలకు అవకాశం ఉండేది కాదని ఆరోపించారు.



## డబుల్ ఇంజన్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్

- వద్రా వద్ద మహిసాగర్ నదిపై జరిగిన ప్రమాదం
- నదిలో పడిపోయిన నాలుగు వాహనాలు
- బీజేపీ 'డబుల్ ఇంజిన్' సర్కార్‌పై కేటీఆర్ విమర్శలు
- మోర్బీ దుర్ఘటనను గుర్తు చేసిన బీఆర్ఎస్ నేత

హైదరాబాద్,జూలై09,(నిజంచెపుతాం) గుజరాత్‌లో మరో వంతెన కుప్పకూలిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇది బీజేపీ ప్రచారం చేసుకునే 'డబుల్ ఇంజిన్ గుజరాత్ మోడల్'కు మరో ఉదాహరణ అంటూ 'ఎక్స్ ' (ట్విట్టర్) వేదికగా ఆయన ఘాటు విమర్శలు చేశారు.గతంలో మోర్బీ వంతెన కూలి 140 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన ఘటనను గుర్తుచేస్తూ, ఇది మరో షాక్‌కు గురిచేసిందని కేటీఆర్ అన్నారు. "డబుల్ ఇంజిన్ సర్కార్లు ఉన్న గుజరాత్, బీహార్‌లలోనే తరచూ వంతెనలు ఎందుకు కూలుతున్నాయి? ఈ ఘటనపై ఎన్డీఎస్ఏ లేదా ఇతర స్వతంత్ర సంస్థలతో విచారణ జరిపిస్తారని ఆశిస్తున్నా. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలి" అని కేటీఆర్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## సాగర్‌కు కొనసాగుతున్న వరద

**నాగార్జునసాగర్ ప్రస్తుత నీటి మట్టం 534.50 అడుగులు**

- సుంకేసుల, జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద
- నాగార్జునసాగర్ జలాశయానికి ఇన్ ఫ్లో 1,05,764 క్యూసెక్కులు
- ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణా నదిలో వరద ప్రవాహం
- పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 177 టీఎంసీలు



జూలై09,(నిజం చెపుతాం) ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణా నదిలో వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి భారీగా వరద నీరు శ్రీశైలం డ్యామ్‌కు చేరుతుండటంతో శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. ప్రాజెక్టు గరిష్ట మట్టానికి నీరు చేరడంతో నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నాలుగు గేట్లు తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు.శ్రీశైలం నుంచి లక్షకు పైగా క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. దీనితో నాగార్జునసాగర్ జలాశయానికి 1,05,764 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. ఔట్ ఫ్లో 9,334 క్యూసెక్కులుగా నమోదైంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 534.50 అడుగులుగా ఉంది. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 177 టీఎంసీలుగా నమోదైంది.

## త్వరలో మోదీ కిట్లు పంపిణీ చేస్తాం

- కేంద్ర ప్రభుత్వం విద్య కోసం రూ.1.28లక్షల కోట్లు కేటాయింపు
- కేంద్రమంత్రి బండి సంజయ్



02

## రాజస్థాన్‌లో కుప్పకూలిన యుద్ధ విమానం

- రాజస్థాన్‌లోని చూరు జిల్లాలో విమాన ప్రమాదం
- ఈ ఘటనలో విమానం నడుపుతున్న పైలట్ మృతి



02

## ఒవైసీ ఫాతిమా కాలేజీ కూల్చివేత చర్యలు నిలిపివేత

- పాతబస్తీ సూరం చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఒవైసీ ఫాతిమా కాలేజ్
- 10 వేల మందికి పైగా పేద ముస్లిం యువతులు చదువుకుంటున్నారన్న రంగనాథ్
- మానవతా దృక్పథంతో కూల్చివేత చర్యలను నిలిపివేశామని వెల్లడి
- ఒవైసీ కాలేజీని కూల్చివేయకపోవడంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందన



02

# మహారాష్ట్ర తరహాలో బీహార్లో ఓట్ల చోరీ

లోక్సభకు, మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో ముందుగా ఇండియా కూటమికి మెజారిటీ ఉన్నట్లు పలు సర్వేలు వెల్లడించాయని రాహుల్ పేర్కొన్నారు. కానీ అనుకోనివిధంగా తాము ఆయా ఎన్నికల్లో ఓడిపోయామన్నారు. అనంతరం ఓటర్ల జాబితాను పరిశీలిస్తే ఎన్నికలకు వారం రోజుల ముందు దాదాపు కోటి మంది కొత్త ఓటర్లను చేర్చినట్లు గుర్తించామన్నారు. అలా కొత్త ఓటర్లను చేర్చిన అన్ని నియోజకవర్గాల్లో భాజపా గెలుపొందిందని ఆరోపించారు. బిహార్లోనూ అదే కుట్ర పన్నుతున్నారని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల తర్వాత తాము ఓటర్ల జాబితా అడిగినప్పటికీ ఎన్నికల కమిషన్ అధికారులు ఇప్పటివరకు దానిని తమకు అందించలేదని రాహుల్ ఆరోపించారు. రాజ్యాంగ విలువలను రక్షించాల్సిన ఎన్నికల కమిషన్.. తన బాధ్యతలు మరిచి భాజపా సూచనల మేరకు పని చేస్తోందని విమర్శలు గుప్పించారు.ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న బిహార్ బందెపై భాజపా నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. బిహార్ ప్రభుత్వంలో ఎలాంటి తప్పులు చూపించడానికి అవకాశం లేకపోవడంతో కాంగ్రెస్ నేతలు ఎన్నికల కమిషన్ ను లక్ష్యంగా చేసుకున్నారని భాజపా నేత షానవాజ్ హుస్సేన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బీహార్ బంద్ ముసుగులో వారు చేస్తున్న గూండాయిజాన్ని రాష్ట్ర ప్రజలు స్వయంగా చూస్తున్నారన్నారు. భారత పౌరులు మాత్రమే రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో ఓటు వేయాలనే ఆలోచనతో మాత్రమే ఈసీ ఓటర్ల జాబితాలను సవరిస్తుందన్నారు.

# త్వరలో మోదీ కిట్లు పంపిణీ చేస్తాం

కరీంనగర్: కేంద్ర ప్రభుత్వం విద్య కోసం రూ.1.28లక్షల కోట్లు కేటాయించిందని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా "మన మోదీ కానుక' 'పేరుతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు 20వేల సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తలచుకుంటే అద్భుతాలు చేయగలరు తలదించుకుని పుస్తకాలు చదివితే భవిష్యత్లో తలెత్తుకుని జీవిస్తాం. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం పూర్తయిన తర్వాత త్వరలోనే మోదీ కిట్లు కూడా పంపిణీ చేస్తాం" అని బండి సంజయ్ తెలిపారు.

# మానవతా దృక్పథంతో కూల్చివేత చర్యలను నిలిపివేశాం

పాతబస్తీలోని సూరం చెరువు పరిరక్షిత ప్రాంతంలో (ఎఫ్టీఎల్) ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నిర్మించిన ఫాతిమా కాలేజీ కూల్చివేతకు సంబంధించి వెల్లువెత్తుతున్న విమర్శలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టత ఇచ్చారు. సామాన్యుల నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు, ఒవైసీ కాలేజీ విషయంలో ఎందుకు మినహాయింపు ఇస్తున్నారని వస్తున్న ప్రశ్నలకు ఆయన వివరణ ఇచ్చారు.ఈ విషయంపై ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ... "ఫాతిమా కాలేజీని ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మించినందున గత ఏడాది సెప్టెంబర్లోనే కూల్చివేసేందుకు ప్రయత్నించాం. అయితే, ఆ కాలేజీలో 10,000 మందికి పైగా పేద ముస్లిం బాలికలు, యువతులు కేజీ నుంచి పీజీ వరకు ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా విద్యనభ్యసిస్తున్నారని మా దృష్టికి వచ్చింది" అని తెలిపారు. పేద ముస్లిం మహిళల అభ్యున్నతికి ఈ విద్యాసంస్థ ఎంతో దోహదపడుతోందని ఆయన అన్నారు.ఒక సామాజిక ప్రయోజనం కోసం నడుస్తున్న సంస్థ కావడంతోనే మానవతా దృక్పథంతో ఆలోచించి కూల్చివేత చర్యలను నిలిపివేశామని రంగనాథ్ వివరించారు. అయితే, ఇతర ఎంఐఎం నేతల అక్రమ నిర్మాణాల విషయంలో కఠినంగానే వ్యవహరించామని ఆయన స్పష్టం చేశారు. "ఇప్పటికే ఎంఐఎం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కబ్జా చేసిన అనేక భారీ నిర్మాణాలను కూల్చివేశాం. సుమారు రూ.1000 కోట్ల విలువైన ఆస్తులను మజ్లిస్ నాయకుల నుంచి స్వాధీనం చేసుకున్నాం. చాంద్రాయణగుట్టలో ఓ ఎంఐఎం కార్పొరేటర్ స్థలాన్ని కూడా రికవరీ చేశాం" అని ఆయన గుర్తుచేశారు.కేవలం సామాజిక కారణాలతోనే ఫాతిమా కాలేజీపై చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నామని, దీన్ని బలహీనతగా చూడవద్దని ఏవీ రంగనాథ్ పరోక్షంగా ప్రస్తావించారు.

# రాజస్థాన్లో కుప్పకూలిన యుద్ధ విమానం..

రాజస్థాన్లో బుధవారం విమాన ప్రమాదం సంభవించింది. చూరు జిల్లాలో ఒక విమానం కుప్పకూలిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న పైలట్ దుర్మరణం పాలయ్యారు. చూరు జిల్లా పరిధిలోని ఓ ప్రాంతంలో ఎయిర్ఫోర్స్కు చెందిన జాగ్వార్ ఫైటర్ జెట్ విమానం కూలిపోయినట్లు స్థానిక అధికారులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు, సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. అక్కడ విమాన శకలాలను, పైలట్ మృతదేహాన్ని గుర్తించారు. ఈ ప్రమాదం జరగడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాద సమాచారం తెలియడంతో ఉన్నతాధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

# డిండి మండల కేంద్రంలో విద్యుత్ సమస్య పై రాస్తా రోకో



డిండ జులై 09, నిజంచెపుతాం : డిండి మండల కేంద్రంలో విద్యుత్ సమస్య పరిష్కారానికై జాతీయ రహదారిపై డిండి గ్రామ యువకులు ప్రజలు భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు క్వావడం జరిగింది . విద్యుత్ సమస్య చాలవుందని., ఇంతకుముందు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అయ్యేదని , ఇప్పుడు మాత్రం సరిగ్గా సరఫరా లేక ప్రజలు చిన్నపిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారులను అడిగితే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తూ మాకేమీ తెలీదు మాకేమీ ఎరగనట్లు ప్రవర్తిస్తున్నారని , విద్యుత్ అధికారులను ,మరియు సిబ్బందిని ఫోన్ లో సంప్రదిస్తే సమాధానం ఇస్తలేరని , ఇంకా ఎన్నిరోజులు ఇలా విద్యుత్ లేకుండా ఇబ్బందులను భరించాలని , చుట్టూ ప్రక్కల గ్రామాలలో వుండటం ఎలా? డిండిమండల కేంద్రంలో వుండక పోవడం విడ్డూరం అని , డిండి మండలం తెలగాణ రాష్ట్రం కాదా? లేక ఇండియా బోర్డర్లోనే లేదా అని అధికారులను అందరూ ఏకతాటిపై వుండి ప్రశ్నిచాలని అందరూ ప్రజలు, యువకులు నాయకులు కలిసి జాతీయ రహదారి పై రాస్తారోకో (ధర్నా చేపట్టారు. దీనికి స్పందించిన విద్యుత్ ఏఈ మరియు అధికారులు విచ్చేసి ఆదివారం లోపు సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.దీంతో ఆందోళన విరమించడం జరిగింది. ఆందోళనకారులు ఆదివారం వరకు సమస్య పరిష్కారం కాకపోతే మళ్లీ ఉద్యమ కార్యచరణ రూపొందించి డిండి బంద్ కు పిలుపునిచ్చి సోమవారం రోజు తీవ్ర ఆందోళన చేస్తామని అధికారులకు హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై రాజు ఆందోళనకారులను పక్కకు జరిపి రహదారిని క్లియర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిండి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

# రోగులకు పండ్ల పంపిణీ...




ఆలేరు జూలై 9 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర వాసవి బిజినెస్ గ్రూప్ వ్యవస్థాపకుడు మడిపడిగే రాజు గుప్తా 50వ జన్మదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి జిల్లా వీబీజీ కమిటీ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా వీబీజీ కన్వీనర్ సముద్రాల ఐడియా శ్రీనివాస్,సభ్యులు కస్తూరి వెంకటేష్,సముద్రాల రవి,బెలదే కాశీనాథ్,జిల్లాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాజు గుప్తా సేవా దృక్పథాన్ని ప్రతిబింబించేలా,మానవతా విలువలకు ప్రాధాన్యం ఇచ్చారు.స్థానికులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

## 26/11 ముంబై దాడుల కేసు..

26/11 ముంబై ఉగ్రదాడి కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తహవర్ రాణా జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు మరోసారి పొడిగించింది. బుధవారం ముగిసిన కస్టడీ గడువు నేపథ్యంలో రాణాను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కోర్టు ముందు హాజరుపరచగా, ఆగస్టు 13 వరకు కస్టడీని పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

# బి. ఎల్. ఓలకు శిక్షణ






**- ఓటర్లను గుర్తించడంలో బి ఎల్ ఓ లదే కీలక పాత్ర- ఆర్ డి ఓ రమణారెడ్డి.**

డిండిజులై 09, నిజంచెపుతాజం : అర్హులైన ఓటర్లను గుర్తించి వారికి కల్పించడంలో బి ఎల్ ఓ లదే కీలక పాత్ర అని దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి అన్నారు. డిండి మండల కేంద్రంలో నీ ఎంపీడీవో కార్యాలయంలో బూత్ స్థాయి అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూతనంగా ఓటు నమోదు చేసుకునే వారికి ఫామ్ 6, విదేశాల్లో ఉన్న భారత పౌరసత్వం కలిగిన వారికి ఓటు హక్కు కల్పించేందుకు ఫామ్ 6(ఏ) చనిపోయిన వారి పేర్లను తొలగించేందుకు ఫార్మ్ 7, సవరణలకు ఫామ్ 8 ను వినియోగించాలని బి ఎల్ ఓ లకు సూచించారు.ఐదేళ్ల నుండి గ్రామంలో లేని వారి పేర్లను ఓటరు జాబితా నుండి తొలగించాలని అన్నారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వంతో కూడుకున్నదే ఉండాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అంబటి ఆంజనేయులు, శిక్షకులు కే శ్రీనివాస్, గోవర్ధన్ రావు తదితరులు ఉన్నారు.

# వైఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు





**- వైఎస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 09(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని వైఎస్ఆర్ జయంతి సందర్భంగా కిసాన్ నగర్ లోని వైయస్.ఆర్ విగ్రహానికి ఘనంగా పూలమాలతో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ...గతంలో ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి బీద,బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలు,ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్మెంట్, ఇతర అనేక సంక్షేమ పథకాలు ప్రజలు ఎంతో లబ్ధి చేకూర్చాయని అదేవిధంగా ప్రజల గుండెల్లో ఎప్పుడు వైయస్.రాజశేఖర్ రెడ్డికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి అత్యధిక పార్లమెంట్ స్థానాలను అందించి మన్మోహన్ సింగ్ గారిని ప్రధానమంత్రిగా కావడానికి కృషి చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి దే అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమయ్య,కాంగ్రెస్ నాయకులు కూర శివకుమార్,కాంగ్రెస్ నాయకులు చందుపట్ల విశ్వేశ్వరరావు,టౌన్ ప్రెసిడెంట్ కూర,వెంకటేష్ జిల్లా గంథ్రాలయ ఛైర్మెన్ అవెస్ చిస్తి,మాజీ చైర్మనులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బర్రె జహంగీర్,మైనార్టీ నాయకులు జలీల్,మజర్ బాయ్,మాజీ కౌన్సిలర్లు సలావుద్దీన్,కె.వెంకటేష్,పెంట ప్రవీణ్,గుర్రాల శ్రీనివాస్,ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్న కేంద్ర ప్రభుత్వం.

**- కార్మికులకు సామానపనికిసమానవేతనముకాల్పించాలి-ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు,**
**- కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనిసవేతనం 26000 రూపాయలు చెల్లియించాలి-రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనుద్దీన**




డిండి జులై 09 నిజంచెపుతాం :డిండి మండల కేంద్రంలోకేంద్ర ప్రభుత్వ%శీ% అవ లంబిస్తున్న ,కార్మిక, ప్రజా, రైతాంగ ,వ్యతిరేక విధానాలను రద్దు చేసుకోవాలని,ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 18 గంటల కార్మికుల పనిని తగ్గించాలని 8 గంటల పని కావాలని ఆనాడు యజమాన్యంతో పోరాడి, 44 కార్మిక చట్టాలలోని 29 చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా తొలగించి 4 కోడ్స్ గా విభజించి అమలు జరుపాలని చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలని, స్కీ%మా%వర్కర్లకు అంగన్వాడి ,ఆశ ,మధ్యాహ్నభోజనం ,గ్రామపంచాయతీ ,మెడికల్,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనిసవేతనం 26000 రూపాయలు నిర్ణయించి అమలుపరచాలని , సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సంఘటిత, అసంఘటిత కార్మికులకు పిఎఫ్ ,ఈఎస్ ఐ, సౌకర్యం కల్పించాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు ఇన్సూరెన్స కంపెనీలకు కట్టబెట్టడానికి ప్రభుత్వం తీసుకున్నారని వెంటనే ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని మండిపడ్డారు. ప్రతి కార్మికునికి నెలకు 5 వేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని, కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు.తదితర డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునివ్వడం జరిగింది .ఈ కార్యక్రమములో సిపిఐ మండల కార్యదర్శి శ్రీ రామదాసు కనకచారి,సహాయ కార్యదర్శి బో ల్లె శైలేష్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బుష్పాక లింగమయ్య, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రామావత్ జవహర్ లాల్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎలిమినేటి దేవయ్య,ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, ప్రేమయ్య తదిరులు పాల్గొన్నారు..

# స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేస్తాం

**- టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి**



సంస్థాన్ నారాయణపురం,జూలై 9,(నిజం చెపుతాం):మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్రస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక,హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయేటటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ సామాజిక చైతన్యత కార్యకర్తలు యువకులు రాష్ట్రవ్యాప్తంగా జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ వార్డ్ నెంబర్స్ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా పోటి చేయడానికి ముందుకొస్తూ మమ్ములను సంప్రదిస్తున్న సందర్భంగా కార్యకర్తల అభిప్రాయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో అభ్యర్థుల నిలబెడుతున్నామని తెలియజేశారు అదేవిధంగా రైతు రుణమాఫీ రైతుబంధు విషయంలో రైతులకు జరుగుతున్నటువంటి అన్యాయాల పైన త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు కొల మహేష్ ముదిరాజ్,కొర్ర సాగర్,లింగం యాదవ్,సింగం కృష్ణ,గజేంద్ర,దువ్వ నవీన్,నక్కరాజు,అనుమల శ్రీరామ్, ఈసం రామకృష్ణ,అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన 'శ్రీవాణి " విద్యార్థిని పూజిత




**- అభినందనలు తెలిపిన పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారాం రెడ్డి.**

నేరేడుచర్ల, జులై 9(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండల కేంద్రంలోని శ్రీ వాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన గుగులోతు.పూజిత, తండ్రి రాంకోటి,2025-26 విద్యా సంవత్సరానికి గాను రాజీవ్ గాంధీ యూనివర్సిటీ అఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ, నిర్మల్ జిల్లా బాసరలో ట్రిబుల్ ఐటీ లో ప్రవేశ అర్హత సాధించినది.శ్రీవాణి పాఠశాలలో చదివిన ఈమె పదవ తరగతిలో 574 మార్కులు సాధించి%శీ%ది. ఈ సందర్భంగా బుధవారం శ్రీ వాణి పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారాం రెడ్డి మాట్లాడుతూ, కార్పోరేట్ స్థాయి విద్యకు దీటుగా గ్రామీణ ప్రాంతంలోని తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం తమ పాఠశాలకు గర్వకారణమని, ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన పూజిత కు తన అభినందనలు తెలియజేశారు. గత 2024-25 విద్యా సంవత్సరంలో కూడా తమ పాఠశాల విద్యార్థిని చందా. లక్ష్మి ప్రియ కూడా బాసర ట్రిపుల్ ఐటీ లోనే సీట్ సాధించిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పట్టణ ప్రముఖులు శ్రేయోభిలాషులు ఆమెకు అభినందనలు తెలిపారు..

# కార్మిక,కర్షిక హక్కుల సాధనకు పోరాటాల మార్గం




హుజూర్ నగర్ జులై 9 నిజం చెపుతాం న్యూస్ మల్లు లక్ష్మి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలాగే పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీర్ మల్లిఖార్జున్ వ్యతిరేక చట్టాలు వెనుకకు తీసుకునే వరకు ఐక్య పోరాటాలు దేశంలో కార్మిక కర్షక హక్కుల సాధనకు పోరాటాల మార్గమని కర్షక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకునే వరకు ఐక్య పోరాటం సాగించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్ లక్ష్మి అలాగే పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీర్ మల్లిఖార్జున్ వివిధ ప్రజాసంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం దేశవ్యాప్త సమ్మె సందర్భంగా హుజూర్నగర్లో ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో సిఐటియు,ఏఐటియుసి,ఐఎఫ్ టియు,బి ఆర్ ఎస్ కె వి సంఘాలు ఎంపీడీవో ఆఫీసు నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన సభలో ఇరువురు మాట్లాడుతూ.150 సంవత్సరాల క్రితం 8 గంటల పని విధానం కావాలని కార్మికులు అనేక పోరాటాలు సాగించారని, పోరాటాల ఫలితంగా అమలైన ఎనిమిది గంటల పని విధానాన్ని నేడు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం 12 గంటలకు మార్చేందుకు నాలుగు లేబర్ కోళ్ల తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాల రాసిందన్నారు.మోడీ 11 సంవత్సరాల కాలంలో స్వతంత్రం వచ్చిన తర్వాత ఎన్నడు లేని విధంగా అనేక దఫాలు దేశవ్యాప్తంగా సమ్మెలు,బందులు జరిగాయన్నారు.ఈపోరాటం పాలకుల తీరుకు నిదర్శనమన్నారు నిదర్శనమన్నారు.ఇటీవల కాలంలో రైతాంగానికి సంబంధించిన మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిందన్నారు. రైతులు,కార్మికులు, వ్యవసాయ కూలీలు బిజెపి ఇతర పార్టీలు 14 నెలల సుదీర్ఘ పోరాటంచేశా యన్నారు.750 మంది వరకు చనిపోయారని, చివరకు గతించడం లేక మోడీ ఆనల్ల చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు.ఈదేశంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తర్వాత అంత పెద్ద పోరాటం ఈ రైతాంగ పోరటమన్నారు.చట్టాలను వెనక్కి తీసుకున్న దొడ్డి దారిని అమలు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు.కార్మిక, కర్షక చట్టాలను కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలతో ముందుకు పోవాలన్నారు.మోడీ పాలన అంతవరకు,కార్మిక,కర్షక హక్కులు సాధించుకునే%శీ%తవరకు ఈ పోరాటాలు ఆగన్నారు.ఈసభ శీలం శ్రీను,బెల్లంకొండ గురవయ్య,మేళ్లచెరువు ముక్కంటి,జడ శ్రీను అధ్యక్షతన జరిగింది.ఈసభలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లావల రాములు,రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఫోటు లక్ష్మయ్య,బి ఆర్ ఎస్ కె వి అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, మహిళా సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఉత్సల సృజన,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం,బ్లాక్ ఐ ఎన్ టి యుసి నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి,తంగేళ్ల వెంకటచంద్ర,గుండు వెంకటేశ్వర్లు,పోసనబోయిన హుస్సేన్,తురక వీరయ్య,శీలం వెంకన్న,వీరబాబు,పాశం రామరాజు ఎలక సోమయ్య గౌడ్, ఎస్కే సైదా,ఇంటి తిరుపయ్య,చలిగంటి జానయ్య, చెవ్వాది సైదులు,రేపాకుల మురళి చిన్న%శీ% వీరమల్లు,తుమ్మ కొమ్మయోన,ఇందిరాల త్రివేణి,కాకి అజయ్,చంద్రం,కోటేశ్వరరావు, రేపాకుల వీరస్వామి,చింతకాయల మల్లయ్య, చింతకాయల పర్వతాలు,కొప్పెర లాలయ్య,సప్పిడి సావిత్రి,గడ్డం వెంకటమ్మ, శాంతరాజ్యం,చింతల వెంకటమ్మ, సుశీల,కుమారి,లక్ష్మయ్య, దేవకరణ,సైదులు,రేణుక, చింతకాయల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి

**- నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి**
**- పని గంటలు పెంచిన జీవో ,282 జీవోను రద్దు పరచాలి**

పాలక వీడు జూలై 9 నిజం చెపుతాం న్యూస్ ఈరోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పాలక వీడు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రదర్శన మరియు రాస్తారోకో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని ఆయన విమర్శించారు కుదించి నాలుగు లేబర్ కోడ్ గా చట్టం తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని కార్మిక హక్కులను కాలరాసే ఈ చట్టాన్ని ఉ



పసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారుకార్మికుల హక్కు అయినా సంఘం పెట్టే హక్కు లేకుండా చేయాలని ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కార్మికుల యొక్క పనిగంటలు 12 గంటలకు పెంచే చట్టం చేసిందని దానిని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 10 విధానాన్ని జీవో 282 జారీ చేసిందని ఆ జీవో ను వెంటనే ఉ పసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారుఅంతేకాకుండా ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నదని ఆ ప్రయత్నం విరమించుకోవాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా భవన నిర్మాణంగ కార్మికులు అంగన్వాడీలు ఆశాలు ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి వెంకటేశ్వర్లు మాతంగి ఏసురత్నం భవన నిర్మాణ రంగం మండల అధ్యక్షులు వేముల రామయ్య కార్యదర్శి నాగరాజు షేక్ అబ్దుల్ రహీం మీసాల మహేష్ నాయకులు మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య పురుషోత్తం రెడ్డి వడ్డే సైదయ్య మల్లారెడ్డి ఆర్లపూడి వీరభద్రం నన్నెపంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

**- కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలన బిజెపి వీడనాడాలి**
**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు**

నాగారం జులై 09.నిజం చెపుతాంకేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మరతత్వ బిజెపి నాయకత్వంలో ని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను విడనాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. బుధవారం నాగారం మండలకేంద్రంలో దేశవ్యాప్తంగాకార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సార్వత్రిక సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చిందన్నారు. కార్మిక వర్గం అనేక పోరాటాల ఫలితంగా లేబర్ కోడ్ లు అమలుకు ఆలస్యం అయినా ప్రస్తుతం వాటిని అమలు చేసి కార్మిక వర్గం హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. 2025 బి26 బడ్జెట్ లో కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందన్నారు. సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందన్నారు. సామాన్యులపై బారాలు మోపి, కార్పొరేట్ గుత్త సంస్థలకు, పెట్టుబడుదారులకు ఐదు వేల కోట్లు రాయితీ ప్రకటించింది అన్నారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలు పట్టించుకోలేదన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కార్మిక వర్గం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టం చేయాలన్నారు. ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఢిల్లీలో రైతులు పోరాటం చేసిన సందర్భంగా రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నేటికీ అమలు చేయలేదన్నారు. కనీస మద్దతు ధర చట్టం చేయాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిర్వీర్యం చేస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ వ్యవసాయ కార్మికుల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదన్నారు. వలసల నివారణ కోసం వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇస్తామన్న ఏడాదికి 12,000 నేటికీ అమలు కాలేదు అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను 16 రకాల నిత్యవసర వస్తువులను




పేదలందరికీ అందించాలన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఈ 11 సంవత్సరాల కాలంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు వేలాదిగా పాల్గొనడం కార్మికుల ఐక్యతకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, సిఐటియు మండల నాయకులు గుడిపురి వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మల్లయ్య, గోడీశాల అనిల్,తదితరులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా పట్టణంలోని కార్మికుల సంఘాల నాయకులు ర్యాలీ

నేరేడుచర్ల, జులై 9(నిజం చెపుతాం న్యూస్):దశాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేస్తున్నందున నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి పాత కార్మిక చట్టాలను పునర్దించాలని. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ఐ ఎన్. టి యుసి.సిఐటియు, ఏఐటియుసి,ఐ ఎఫ్ టి యు, కాంగ్రెస్ సిపిఎం, సపిఐ,సిపిఐ,ఎంఎల్ న్యూ డెమోక్రసీ,(మాస్ లైన్ ),సంఘాలు పార్టీల ఆధ్వర్యంలో తమ విధులను బహిష్కరించి నేరేడుచర్ల పట్టణంలోని భారీ ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా జరిగిన సభలో ఐ ఎన్ టి యు సి, సీఐటియు, ఎ ఐటి యుసి సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్ ) నాయకులు మాట్లాడతు కొణతం చిన్న వెంకటరెడ్డి,నీలా రామ్మూర్తి,ధూళిపాల ధనంజయ నాయుడు, వాసపల్లయ్య, మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడులనువెంటనే రద్దు చేయాలని అసంఘటితరంగా కార్మికులు కాంట్రాక్టు కార్మికులు మరియు స్కీం కార్మికులతో సహా కార్మికులందరికీ జాతీయస్థాయిలో కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్టు కార్మికులకు సమానమైన పనికి సమాన వేతనం ఇవ్వాలని నెలకు కనీసం పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని అసంఘటిత కార్మికులు మరియు వ్యవసాయ కార్మికుల తో సహా అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ధరల పెరుగుదలను నియంత్రించాలని ఆహారము మందులు వ్యవసాయం పనిముట్లు ఎరువులు మరియు యంత్రాల వంటి ముఖ్యమైన వస్తువులపై %స్త్రర్%తొలగించాలని పెట్రోల్ ఉ



త్పత్తులు మరియు వంటగ్యాస్ సెంట్రల్ ఎక్సైంజ్ పనులు ఘనంగా తగ్గించాలని ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయాలని ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయాలని వారు కోరారు ఉచిత విద్యాహక్కు ఉచిత ఆరోగ్యకు నీరు మరియు అందరికీ పారిశుధ్యం అందుబాటులోకి తేవాలని నూతన విద్యా విధానం 2020 ను రద్దుచేసి అందరికీ గృహ నిర్మాణం అమలు చేయాలని వారు కోరారు దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మె జయప్రదానికై సహకరించిన అన్ని ట్రేడ్ యూనియన్లకు అన్ని రాజకీయ పార్టీలకు రానున్న కాలంలో దేశవ్యాప్త ఉద్యమాలకు ముందుండాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నాగేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి సిపిఐ నాయకులు కత్తి శ్రీనివాస్ రెడ్డి నేరేడుచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, బెల్లంకొండ నరసింహారావు,మాస్ లైన్ నాయకులు సయ్యద్ హుస్సేన్ సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, కాంగ్రెస్ నాయకులు రామారావు పారేపల్లి




సత్యనారాయణ.కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రినాగేశ్వరరావు సింహాద్రిసిపిఎం మహిళా నాయకురాలు మొగిలిచర్ల రుద్రమ్మ సిపిఐ నాయకురాలు ఏ లక్ష్మి సిహెచ్ కృష్ణవేణి తాపీ మేస్త్రి యూనియన్స్.కె సత్తార్ గుంజ రవీందర్ ఆశా వర్కర్లు తులసి యశోద మధ్యాహ్న భోజన వర్కర్లు మంగమ్మ జయమ్మ ఆటో యూనియన్ నాయకులు చందమల్ల వెంకన్న,చిన్న శ్రీను పెయింటింగ్ వర్కర్స్ మల్లయ్య శ్రీరాములు వేర్వాస్ కోడి రెక్క శ్రీనివాస్ హమాలి వర్కర్స్ పాశం శ్రీను అచ్చాలు నగేష్ ఆర్ఎంపి సంఘం నుండి వడ్లమూడి ఉపేందర్ మున్సిపాలిటీ సిబ్బంది ఎస్కే జానీ, నందిపాటి మట్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చ శ్రీను, మన్నెపంగా శ్రీను, రణపంగా నాగయ్య,పాండు నాయక్, రాంరెడ్డి, ఇస్తియాక్, వాసా కరుణాకర్ పఠాన్ జానీ, గుర్రం ఏసు,కోదాటి సైదులు, సిపిఐ నాయకులు చిలక రాజు శ్రీను,రావుల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు బాసటగా సిఎం రిలీఫ్ ఫండ్

హుజూర్ నగర్ జులై 9 నిజం చెపుతాం న్యూస్ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తుందని ఉత్తమ్ సోషల్ మీడియా సోల్జర్, 14వ వార్డు ఇందిరమ్మ కమిటీ మెంబర్ దగ్గుపాటి కవిత బాబురావు అన్నారు తిలక్ నగర్ 14 వార్డ్ కు చెందిన జడ భవాని భర్త సుదీర్ తన కూతురు విషిత కు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం గత 6నెలలు క్రితం దరఖాస్తు చేసుకోగా,ఈ రోజు దానికి సంబంధించిన 40,000 రూపాయల చెక్ ను లబ్ధిదారులకు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల కొరకు వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి చికిత్స కోసం, అతి తక్కువ సమయం లో అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు సద్వినియోగం చేసుకోవాలనీ, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తోసీఎం రిలీఫ్ ఫండ్ నిధులు త్వరిత గతిన విడుదలవుతున్నాయని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా ఆపద వచ్చినప్పుడు 5 లక్షల పరిమితి ఉండగా...కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచిందనీ, ఆరోగ్య శ్రీ కార్డు బి. పి.ఎల్ కుటుంబాలతోపాటు రేషన్ కార్డు లేనివారు కూడా ఈ



పథకానికి అర్హులుగా ఉంటారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్య విషయం లో ప్రత్యేక దృష్టి పెట్టింది అని ఆయన అన్నారఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల్లపూడి దయాకర్ సిపిఐ నాయకులు సోమగానికి కృష్ణ సిపిఐ దేశ దేశ బోయిన ఎంకన్న తిలక్ నగర్మాలలు మామిడి ఇమ్మానుయేల్ కోల్లపూడి కళ్యాణ్ అలవాల ఉపేందర్ మామిడి బెంజిమెన్ హరీష్ మహిళలు మంగతాయి కరుణమ్మ పద్మ మరియమ్మ మమత కాంతమ్మ బాయ్అమ్మ అభిరంజమ్మ సరోజన మరియు తదితరులు పాల్గొన్నారులి

# ప్రభుత్వ జూనియర్ కళాశాల హుజూర్ నగర్ లో పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం




హుజూర్ నగర్ జులై 9 నిజం చెపుతాంన్యూస్ హుజూర్నగర్ మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ఇన్చార్జి ప్రిన్సిపల్ గుంటుపల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం అశోక్ పాల్గొన్నారు 100 రోజుల ప్రణాళికలో భాగంగా కళాశాలలో విద్యార్థులకు పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కలిగించి వారికి వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులుగా ప్రశంసా పత్రము మెమెంటోలు మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా అందజేసినారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బ్రహ్మచారి శ్రీనివాస్ నరసింహారావు రవిబాబు రమేష్ నాగుల్ మీరా ఉపేంద్ర శోభారాణి అరుణ్ జ్యోతి రామమూర్తి తేజ తిరుమల్ రావు నాగమణి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# పరిమితికి మించి ప్రయాణం

**- భద్రత పట్ల అధికారుల నిర్లక్ష్యం**
**- పట్టు జారితే... అంతే సంగతి**
**- ప్రమాదకరంగా... కూలీల ప్రయాణం**
**- బతుకు కోసం ప్రాణాలతో సాహసం చేస్తున్న కార్మికులు.**




నాగారం జులై 09. నిజం చెపుతాం:కుక్కినట్లుగా ఆటోల్లో కూలీల నిత్య ప్రయాణం..కాని అధికారులైనా పట్టించుకోరు ఉపాధి కోసం గ్రామాల నుంచి పట్టణాలకు,ఇతర గ్రామాలకు రోజూ కొంత మంది కూలీలుఆటోల్లోప్రయాణిస్తున్నారు.అయితే ఈ ఆటోలలో ఎక్కువమందిని కూర్చోబెట్టడంతో కూలీలు గుదిబండిగా కూర్చొని ప్రయాణించాల్సి వస్తోంది.ఇది ఎంత ప్రమాదకరమో తెలియందికాదు..కానీ బతుకుదెరువు కోసం ఇవన్నీఅనివార్యమవుతోందని కూలీలు తెలుపుతున్నారు.పోలీసు శాఖ,ట్రాన్స్పోర్ట్ అధికారులు రోడ్లపై నిత్యం వాహనాల తనిఖీలుచేస్తుంటారు.హెల్మెట్ లేకపోతే వాహనదారులకు ఫైన్ వేస్తారు,కానీ ఈ రకంగా అధిక మందిని ఆటోలో తరలిస్తున్న మాత్రం వీరి దృష్టికి రావడం లేదా..అన్న ప్రశ్న ప్రజల్లో ఉత్పన్నమవుతుంది.తరచూ జరిగే రోడ్డు ప్రమాదాల్లోఓవర్‌లోడింగ్ కూడాఒకప్రధానకారణం,అయినా దీని పట్ల అధికారుల నిర్లక్ష్యం మాత్రం మారడం లేదు.కూలీలు బతుకు కోసం తక్కువ డబ్బుతో ప్రయాణించాలనుకుంటే..ఆటో డ్రైవర్లు ఎక్కువ మంది తీసుకెళ్లి ఎక్కువ డబ్బుసంపాదించాలనుకుంటున్నారు.ఈ పరిస్థితిని మారుస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం అవుతుంది.అధికారులస్పందనఅవసరం.అనుమతులు లేని ఆటోలకు నియంత్రణ,ప్రయాణికుల సంఖ్యపై కఠిన నిబంధనలు అమలు చేయాలి.అప్పుడే ఈ ప్రమాదకర ప్రయాణాలకు చెక్ పడుతుందని ప్రజల్లో అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అధికారులు ఆటువైపు దృష్టి సారించాలని మండలప్రజలు, మేధావులు, కోరుకుంటున్నారు

# ఉస్మాన్ కుటుంబానికి 51,000 వేల రూపాయల ఆర్థిక సాయం

**- అగ్రో ఎంప్లాయిస్ డీలర్ ఆధ్వర్యంలో**



నేరేడుచర్ల, జులై 9(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలం పీర్ సాబ్ గూడెం గ్రామానికి చెందిన షేక్ ఉస్మాన్ ప్రమాదవశాత్తు మరణించగా అగ్రో ఎంప్లాయిస్ డీలర్స్ ఉస్మాన్ కుటుంబానికి అండగా నిలిచి బుధవారం 51,000/-రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఆగ్రో ఎంప్లాయిస్ డీలర్స్. సభ్యులుబాధిత కుటుంబానికి నేరేడుచర్ల వ్యవసాయ అధికారి జావిద్ నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో అగ్రో ఎంప్లాయిస్ డీలర్ సభ్యులు జయలక్ష్మి ఫెర్టిలైజర్స్ ప్రొప్రైటర్ పోల సతీష్,గడ్డిపల్లి "పూర్ణిమా ఫెర్టిలైజర్స్ కందిబండ వెంకన్న యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి,కోరమండల్ రాంరెడ్డి,సుభాన్, నరేష్, జైతురామ్ ,నరసింహారెడ్డి,గౌతమ్, వెంకన్న ,రాంప్రసాద్, వెంకన్న, సైదులు, అన్వర్ తదితరులు పాల్గొన్నారు...

# కదం తొక్కిన కార్మిక లోకం...

**- ఎరుపెక్కిన మణుగూరు పట్టణం..**
**- కార్మికుల కడుపు కొట్టి కార్పొరేట్లకు మేపే కుట్ర..**
**- శ్రమ దోపిడికి పాల్పడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు..**
**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీమణుగూరు: జులై 9 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజాస్వామ్యపు హక్కులను కాలరాసేందుకు 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను ప్రవేశ పెట్టడం కార్మికుల కడుపు కొట్టి కార్పొరేట్లకు మేపే కుట్ర జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మణుగూరు పట్టణంలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు కదం తొక్కారు ఎర్రజెండా రెపరెపలతో మణుగూరు పట్టణ ఏర్పెక్కింది స్థానిక శ్రామిక భవనం నుండి వయా తెలంగాణ చౌరస్తా వరకు అక్కడ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం అంబేద్కర్ సెంటర్ లో సిపిఎం మండల కార్యదర్శి సత్తుపల్లి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కనీస వేతనం కనీస వేతనం 26,000 గా నిర్ణయించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులు కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి, ప్రజాస్వామ్యాన్ని, పరిరక్షించుకునేందుకు కార్మికుల ప్రశ్నించే గొంతుకను నొక్కుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు నేడు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కార్మిక వర్గం కదం తొక్కుతుందని అన్నారు రైతులు చేసిన పోరాటాలకు కేంద్ర ప్రభుత్వం తలవంచిందన్నారు ఆదివాసి చట్టాలను తుంగలో తొక్కే జీవో నెంబర్ 49 రద్దు చేయాలన్నారు లేబర్ కోడుల అమలులో భాగంగా కేరళ మినహా దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పని గంటల విధానాన్ని పెంచుతున్నాయన్నారు దానిలో భాగంగానే తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం జీవో నెంబర్ 282 తీసుకొచ్చిందన్నారు వెంటనే రద్దు చేయాలన్నారు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజనులను, మావోయిస్టులను ఏకపక్షంగా చంపడం నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికుల గొంతు నొక్కే నాలుగు లేబర్ కోడులు రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలుపుతామన్నారు కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశాన్ని పాలిచ్చేది గుజరాత్ రాష్ట్రాన్ని చెందిన మోడీ, అమిత్ షా,లు ఆదాని అంబానీ లకు దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి వారికి కట్టబెడన్నారని ఆవేదన వ్యక్తం చేశారు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శ్యామల మాట్లాడుతూ కార్మికులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని కార్మిక హక్కులను కాపాడుకోవాలని ఇలాంటి సమ్మెలో కార్మికులందరూ పాల్గొనవలసిన బాధ్యత ఉందని తెలిపారు ఐక్య ఉద్యమాలు నిర్వహించేందుకు కార్మికులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న పిట్టల నాగమణి కార్యవర్గ సభ్యులు మాచారపు లక్ష్మణరావు తోట పద్మ కోండ్రు గౌరీ పల్లపు నాగేశ్వరరావు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కమిటీ సభ్యులు ముత్యాల సుమ న్ బండారు సారిక అఖిల్ నైనారపు నాగేశ్వరరావు శైలజ హేమలత రమణ రంగా సదానందం లక్ష్మీనారాయణ గట్టమ్మ ,శాంతి ,సరిత ,సాయి, మిడ్ డే మీల్స్ అంగన్వాడి గ్రామపంచాయతీ ,మున్సిపాలిటీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు జీవి మాల్ కార్మికులు మరియు తదితర ప్రజాసంఘాల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెకు ఆల్ పెన్షనర్స్ సంఘీభావం




భద్రాచలం జులై 9 (నిజంచెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నుదేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మె కు వివిధ ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు కూడా మద్దతు తెలిపాయి అందులో భాగంగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరక బుధవారం భద్రాచలంలో సీఐటీయు తదితర సంఘాల చే నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు భద్రాచలం డివిజన్ కమిటీలు మద్దతు తెలియజేస్తూ ఆల్ పెన్షనర్స్ కార్యాలయం నుండి ఫ్లెక్సీ ని ప్రదర్శిస్తూ పెన్షనర్ల ఐక్యత వర్ధిల్లాలని, నాలుగు లేబర్ కో డులను రద్దు చేయాలని, పనిహక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సిపిఎస్ మరియు యుపిఎస్ రద్దు చేయాలని తదితర డిమాండ్లను నినదిస్తూ ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి, డివిజన్ నాయకులు సిహెచ్ సుబ్బయ్య చౌదరి, నాలం సత్యనారాయణ, ఎస్ రాజబాబు, మాదిరెడ్డి రామ్మోహనరావు, బోరుసా మురళీకృష్ణ, పంపన సత్యనారాయణ, పరిటాల సుబ్బారావు, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, ఐ వి సత్యనారాయణ, వీరభద్రరావు, కన్నయ్యలాల్, బి రాజు, మరియు పెన్షనర్లు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు మరి ఇతర సంఘాలు నిర్వహించిన సమావేశంలోకూడా పాల్గొనటం జరిగింది.

# అక్రమ మట్టి రవాణాను అడ్డుకున్న జాతీయ హ్యూమన్ రైట్స్

**- అభివృద్ధి పేరుతో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు...**




పాలేరు, జూలై 09 ( నిజం చెపుతాం న్యూస్ )ముదిగొండ మండల కేంద్రమైనటువంటి ముదిగొండ గ్రామ నడిబొడ్డును ఉన్న గవర్నమెంట్ హాస్పటల్ నుండి అక్రమ మట్టి రవాణా వివరాల్లోకి వెళితే డిప్యూటీ సీఎం చేసే అభివృద్ధిలో భాగంగా ముదిగొండ గవర్నమెంట్ హాస్పిటల్ కి 50 పడకల ఆసుపత్రి శాంక్షన్ అయ్యింది. దాని నిమిత్తం కాకతీయ బిల్డర్స్ చే పని మొదలుపెట్టారు. ముదిగొండలో ఒక పెద్దాయన ఆ సైట్ ఇన్చార్జికి కి ఇక్కడ నేను ఏదైనా నేను చూసుకుంటాను ఈ నియోజకవర్గం నాది అని సైట్ ఇంచార్జ్ వద్దు అన్నా గానీ మట్టి అక్రమంగా బయటకు రవాణా చేశారు. ఈ విషయం జాతీయ హ్యూమన్ రైట్స్ ముదిగొండ మండల అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్ దృష్టికి రాగా ముదిగొండ మండల తాసిల్దార్ సునీత ఎల్జిబిత్ కి ఫిర్యాదు చేయగా ఆర్ఐ ని పంపించి ఎంక్వయిరీ చేయించారు. ఎంక్వైరీలో సైట్ ఇంచార్జ్ చెప్పిన మాటలు ఇక్కడ లోకల్ ఓ పెద్దాయన ఈ నియోజకవర్గ మాది ఏదైనా నేను చూసుకుంటాను నేను బయటకు మట్టి వద్దు అని చెప్పిన గాని అతను దాదాపు 40 టిప్పర్లు దాకా మట్టి బయటకు తోలారు, మా దగ్గర సీసీ ఫుటేజ్ కూడా ఉన్నది. ఏదైనా అంటే ఆంధ్ర, తెలంగాణ అని విభేదం చూపిస్తున్నారు. మీరు ఆంధ్ర నుంచి ఇక్కడికి వచ్చారు అని అన్నట్లుగా ముదిగొండ ఆర్ఐ వహీదాకి, ముదిగొండ పెద్దమనుషులు మందరపు శ్రీనివాసరావు, మందరపు వెంకన్న, గోకునిపల్లి వీరస్వామికి అలాగే జాతీయ హ్యూమన్ రైట్స్ ముదిగొండ మండల అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్ అందరి సమక్షంలో తెలియజేశారు.

# మహానేత, ఆరోగ్యశ్రీ రూపకర్త, డాక్టర్. వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి ఉత్సవం



పాలేరు, జూలై 09 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో స్వర్గీయ మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి ఉత్సవం ఘనంగా జరిగించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఆరోగ్య శ్రీ రూపకర్త,108,104 ల ద్వారా అనేక ప్రాణదాత, 1 రూపాయలకే రేషన్ బియ్యం,రైతులకు ఉచిత కరెంటు మహిళలకు అభయ హస్తం, పావలా వడ్డీ రుణాలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు, బడుగు బలహీనవర్గాలకు అభివృధి ఫలాలు అందించిన మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి కి, రాష్ట్ర ప్రజానీకం చాలా రుణపడి ఉంటామని, తెలియజేస్తూ, వారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించటం మన అదృష్టమని కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా నెలకొండపల్లి మండల నాయకులు నెల్లూరి భద్రయ్య , రవేళ్ళ కృష్ణారావు, గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లం శ్రీనివాసరావు, లిఫ్ట్ ఛైర్మన్ చావా కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు భూక్యా లక్ష్మణ్, గుగులోత్ చంటి, బెల్లం కృష్ణమూర్తి , చావా కోటయ్య, ఎల్లూరి కోటేశ్వరరావు, భాగం హనుమంతరావు, భాగం ప్రభాకరరావు, టీడీపీ భాగం మురళీ, చావా రమేష్తదితరులు పాల్గొన్నారు.మోటాపురం గ్రామ కాంగ్రెస్ కమిటి.

**పాలేరు, జులై 09 ( నిజం చెపుతాం న్యూస్ )**

నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అబిమానులు.ఈసందర్భంగా ఆయన చేసిన కృషి, అబివృద్ధి పనులు నెమరు వేసుకుంటూ పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు.రాజన్న నీవు దూరమైన, నీ సాహసం చెరగని సంతకం, నీ ప్రస్థానం మరువని జ్ఞాపకంనీ జయంతి సంధర్భం గా, నిన్ను స్మరించుకుంటునీ ఆత్మ ఎక్కడున్న శాంతి కలగాలని ప్రార్థిస్థ ఇవే మా నివాళులు ఈ కార్యక్రమంలో నాచేపల్లి ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.



# గురు పౌర్ణమికి ముస్తాబవుతున్న సాయి మందిరం



భద్రాచలం జులై 9 (నిజంచెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరం లో గురువారం నాడు గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సాయి బాబా వారి మందిరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ తెలిపారు.భక్తుల సహకారంతో నూతనముగా 10 లక్షల రూపాయల వ్యయంతో ఆలయం ముందు షెడ్ నిర్మాణం జరిగిందని, అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం ఆలయం పక్కన ఆడవారికి మగవారికి వేరే వేరే భోజనం జరిగేటట్లు ఏర్పాట్లు తీసుకుంటున్నామని 4,000 మందికి భోజనం అలాగే సుమారు 7000 మంది భక్తులకు ఉచిత బూంది ప్రసాదం, అదేవిధంగా వచ్చే భక్తులు అందరికీ క్యూ సిస్టంలో దర్శనం అయ్యే విధంగా మరియు బాబా వారి ఆలయం పూలతో అలంకరణ పలు కార్యక్రమాలు చేస్తున్నట్లుభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గురు పౌర్ణమి నాడు శ్రీ సాయి బాబా వారి దర్శించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- పేదవారి సొంత ఇంటి కలను సహకారం చేసిన శ్రీ పొంగులేటి శ్రీనన్నా**



పాలేరు, జులై 09 ( నిజం చెపుతాం న్యూస్) గత పది సంవత్సరలలో పేదవారికి ఇల్లు రాక తీవ్ర ఇబ్బందులు పడిన పేదవారిని ఆదుకోవాలని వారికి ఇల్లు ఏర్పాటు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వంలో పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయించి పేదవారి సొంత ఇంటి కలను సహకారం చేయించిన మన ప్రియతమా నేత పేదల పెన్నిధి తెలంగాణ రెవిన్యూ, గృహనిర్మాణం మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు.మండలంలోని వివిధ గ్రామాలలో మంత్రి శ్రీనివాసరెడ్డి మంజూరి చేసిన ఇందిరమ్మ ఇల్లను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు. ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నేపూసల సీతారాములు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారులకు అవగాహనా కల్పించినారు. ఇందిరమ్మ ఇళ్లను త్వరితా గతిలో పూర్తి చేసుకొంటే వెంటనే బిల్లు మంజూరి అవుతాయని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనన్నా గృహ నిర్మాణం శాఖ మంత్రి గా ఉండటం మన అదృష్టం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ ఈవూరి శ్రీనివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కానమర్లపూడి రాము, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు భవిత కేంద్రానికి మంజూరైన ఫర్నిచర్

**- బోధన అభ్యసన సామాగ్రిని పరిశీలించిన**
**- జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ మణుగూరు జూలై 9 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం జిల్లాలో ఏర్పాటు చేయబడిన 6 భవిత కేంద్రాలకు ఫర్నిచర్ మరియు బోధన అభ్యసన సామాగ్రి కొరకు ఒక్కో భవితకు 2 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని, అందులో భాగంగా కొనుగోలు చేసిన సంబంధిత సామాగ్రిని ఈరోజు జిల్లా విద్యాధికారి పరిశీలించినారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి మాట్లాడుతూ, మంజూరైన ఈ సామాగ్రితో దివ్యాంగ బాలలకు చక్కని బోధన అభ్యసనను అందించి, సాధారణ పిల్లల వలె మీరు కూడా ఉన్నత విద్యను అభ్యసించి ఉజ్వల భవిష్యత్తును పొందేలా తర్ఫీదును ఇవ్వాలని సమ్మిళిత విద్య రిసోర్స్ పర్సన్ లకు సూచించారు.అదేవిధంగా రానున్న కాలంలో జిల్లాలోని 17 మండలాలకు ప్రత్యేకంగా భవితా కేంద్రం నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయని, ఈ భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగ పిల్లలు సాధారణ పిల్లలతో పాటుగా చదువుకునే అవకాశాన్ని కలిగి ఉంటారని తెలియజేశారు. భవిత స్కూల్ ను విసిట్ చేసి ఇందులో భాగంగా పిల్లలకు సంబంధించిన టిఎల్ఎం ను పరిశీలించారు. పిల్లల తల్లిదండ్రులతో మరియు పిల్లలతో కాసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి పిల్లలతో ఇంటరాక్ట్ అయ్యారు.ఈ కార్యక్రమంలో సీఎంఓ -ఐ ఈ కోఆర్డినేటర్ సైదులు ఏ ఎం ఓ నాగరాజు శేఖర్ మణుగూరు మండలం ఎంఈఓ స్వర్ణల స్వర్ణ జ్యోతి మేడం, అశ్వాపురం ఎంఈఓ వీరస్వామి కాంప్లెక్స్ హెచ్ఎం, నాగశ్రీ మేడం శ్రీలతమేడం , ఎంఆర్సి స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు యూరియా కేటాయింపులు తగ్గించడంతో తీవ్ర అన్యాయం...! :

**- ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు**



బోనకల్ జూలై 9. నిజం చెపుతా%శీ%బీతెలంగాణకు అవసరమైన యూరియా మొత్తాన్ని కేటాయించకుండా,రాజకీయ ప్రేరణలతో ఇతర రాష్ట్రాలకు మళ్లించడం అన్యాయమని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కోత విధిస్తూ,బీజేపీ పాలిత రాష్ట్రాలకు దారి మళ్లించి సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.2025 ఖరీఫ్ సీజన్లో తెలంగాణకు కేటాయించిన యూరియా: గతేడాది:60,000 టన్నులుఈ సంవత్సరం:కేవలం 30,000 టన్నులు.45% తగ్గింపు.తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎఫ్సీఎల్ ఉత్పత్తి చేసిన యూరియా కూడా తెలంగాణకు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలకు తరలించడాన్ని ఖండించారు.మూడు ప్రధాన డిమాండ్లు: 1.గతేడాది స్థాయిలో యూరియా కేటాయింపులను వెంటనే పునరుద్ధరించాలి. 2.ఆర్ఎఫ్సీఎల్లో తయారైన యూరియాను మొదట తెలంగాణకే కేటాయించాలి. 3.రాజకీయ ప్రేరణలకంటే రైతుల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వలీ అని ఆయన అన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి






సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 09(నిజం చెపుతాం)తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ అభియాన్ లో భాగంగా తపస్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పీఆర్సీ ఇవ్వాలని, అలాగే కెజిబివి ఉపాధ్యాయులకు పేస్కెల్ వర్తింపజేయాలనీ, ఇంటర్ అప్గ్రేడ్ చేసిన స్కూలల్లో సిఆర్టి లకు ప్రమోషన్ ఇవ్వాలని,కేర్ టెకర్ లను నియమించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో జిల్లా బాధ్యులు రాజయ్య, గంగారామ్, మండలం బాధ్యులు కిషన్, శ్రీను ప్రకాష్, ప్రవీణ్ కుమార్,నరేష్ జగదీశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో బోనాల చెక్కుల పంపిణీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జులై 9 (నిజం చెపుతాం) ఉప్పల్ నియోజకవర్గానికి సంబందించిన 127 దేవాలయాలకు రూపాయలు 55.37.500 బోనాల చెక్కుల పంపిణీ ఎంజిఆర్ఐ అభయాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.%ఎ%ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేవాలయాలకు చెక్కుల అమౌంట్ ను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ , మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ,మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ పాల్గోని 55 లక్షల రూపాయల 189 చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవాలయం ఈవో వెంకన్న వారి సిబ్బంది దేవాదాయ శాఖ అధికారులు, 177 దేవాలయాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడుల రద్దుకై కదం తొక్కిన కార్మిక లోకం

**- భద్రాచలం పట్టణంలో భారీ ప్రదర్శన ఆర్డీవో కార్యాలయం ముందు మహాధర్నా**
**- లేబర్ కోడ్ ల అమలును అడ్డుకుంటాం**
**- సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి**




భద్రాచలం జులై 9(నిజంచెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక సంఘాలు ఇచ్చిన జాతీయ సార్వత్రిక సమ్మె భద్రాచలం పట్టణంలో విజయవంతమైంది.లేబర్ కోడుల రద్దు కోసం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కదం తొక్కారు. వందలాది మంది కార్మికులు భద్రాచలం పట్టణ పురవీధుల్లో మహా ప్రదర్శన నిర్వహించారు. ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మొదట అంబేద్కర్ సెంటర్ లో సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి మాట్లాడుతూ లేబర్ కోడులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమరశీల కార్మిక పోరాటాల ద్వారా లేబర్ కోడులను అమలుకాకుండా అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.లేబర్ కోడ్ లు అమలు జరిగితే ఆధునిక సమాజంలో కార్మికులు బానిసలుగా మారతారని ఆందోళన వ్యక్తం చేశారు. వేలాది మంది కార్మిక నాయకుల త్యాగాలు, కమ్యూనిస్టు ,వామపక్ష పార్టీలు చట్టసభల్లో ,బయటచేసినపోరాటంస్వాతంత్ర ఉద్యమ త్యాగాల ఫలితంగానే ఈ చట్టాలు వచ్చాయన్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసిన మోడీ ప్రభుత్వానికి అదే పోరాటాల ద్వారా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, వేతనాలు పెంచుకునే హక్కు, చేసిన పనికి వేతనం పొందే హక్కు ఇలా అన్ని రకాల హక్కులను లేబర్ కోడుల ద్వారా కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి పేర్కొన్నారు. సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులను కేంద్ర బిజెపి ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. కార్మికులు సృష్టిస్తున్న సంపదను.మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడం కోసమే లేబర్ కోడ్ తెచ్చిందని విమర్శించారు. కార్మిక హక్కుల్ని అరించి కార్మికులను బలిపీఠం ఎక్కించే ఈ లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.బి నర్సారెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం పెంచిన పని గంటల జీవో 282 ను రద్దు చేయాలనిడిమాండ్ చేశారు. బిజెపి తెచ్చిన లేబర్ కోడెలను రాష్ట్రంలో అమలు చేయాలని ప్రయత్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రైతుల పంటలు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని ,ఉపాధి హామీకి నిధులు పెంచాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని సార్వత్రిక సమ్మె డిమాండ్లు అన్నింటిని కేంద్ర ప్రభుత్వం బేషరత్తుగా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ నాయకులు ఎర్రంశెట్టి వెంకట రామారావు ,ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ,డి సీతాలక్ష్మి ,గిరిజన సంఘం జిల్లా నాయకురాలు సున్నం గంగ ,,సి ఐ టి యు అనుబంధ రంగాల నాయకులు కొలగాని రమేష్ ఎస్కే జాకీర్ ,చంద్ర లీల, సావిత్రి ,అప్పారి రాము, వేణు ,అనుగోజు మధుసూదనా చారి, గుమ్మడి నాగరాజు, చంటి, రాజబాబు నరసమ్మ, రమణ ,సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు అజయ్ కుమార్ ,పెన్షనర్స్ యూనియన్ నాయకులు బంధు వెంకటేశ్వరరావు, సిఐటియు పట్టణ నాయకులు పి సంతోష్,, భూపేందర్ గిరిజన సంఘం నాయకులు కుంజా శ్రీనివాస్, సిఐటియు నాయకులు కాపుల రవి శివమ్మ ఐద్వా సీనియర్ నాయకులు ఎన్ లీలావతి ప్రజానాట్యమండలి నాయకురాలు గౌతమి సిఐటియు నాయకులు చుక్కా మాధవరావు లక్ష్మణ్ రామకృష్ణ ధనకొండ రాఘవయ్య టీఎన్జీవో మాజీ నాయకులు చల్లగుల్ల నాగేశ్వరరావు సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కనక తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేసిన,కాంగ్రెస్ పార్టీ నాయకులు దారావత్ రాంబాబు మరియు మిత్ర బృందం



జులై 9(నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం గాంధీనగర్ గ్రామపంచాయతీకి చెందిన గుగులోత్ రవీందర్ కి, ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైరా శాసనసభ్యులు,మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకుదారావత్ రాంబాబుఇల్లు మంజూరు చేయించినందుకు భూక్యా రాజేష్ మరియు గుగులోత్ రవీందర్ వారి కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో గాంధీనగర్ కాంగ్రెస్ నాయకులు మంగీలాల్,మాలోత్ భద్రు, భూక్యా ధర్మ,గుగులోత్ నగేష్, కళ్యాణ్,నరసింహ,మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

**- తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్,**
**- సీఎం దృష్టికి తీసుకెళ్తానన్న ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 9 (నిజం చెపుతాం) మలిదశ ఉద్యమకారుడు గరిక సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ . ఉప్పల్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ని. కలిసి ఉద్యమకారులకు ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని మందమల పరమేశ్వర్ రెడ్డి కి లెటర్ ద్వారా కలవడం జరిగింది ఈ సందర్భంగా బంధముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగే విధంగా ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆమెని నెరవేర్చే విధంగా ప్రయత్నిస్తానని మాటిచ్చారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్. గరిక సుధాకర్ మీడియా కన్వీనర్ దొమ్మటి కిరణ్ ఉద్యమకారులు ఏరువా అశోక్ బండ వినేష్ వినయ్ రెడ్డి మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బిగ్ బాస్కెట్ ఆన్లైన్ గ్రోసరీ స్టోర్ ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 9 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్ లోని చిల్కానగర్ కార్పొరేటర్ ( వార్డు కార్యాలయం )కార్యాలయం పక్కన రాఘవేంద్ర నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన బిగ్ బాస్కెట్ ఆన్లైన్ గ్రాసరీ స్టోర్ ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో బిగ్ బాస్కెట్ ఆన్లైన్ గ్రాసరీ స్టోర్ ని ప్రారంభించడం ఎంతో శుభసూచకమని బంజారాహిల్స్ ,జూబ్లీహిల్స్ లాంటి గొప్ప ప్రాంతాలలో ఏర్పాటు చేయాల్సిన బిగ్ బాస్కెట్ స్టోర్ ని చిల్కానగర్ డివిజన్లో ఏర్పాటు చేస్తున్నారంటే ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి విశాలమైన రోడ్లు ఎక్కువ శాతం ఉద్యోగులు నివసించే ప్రాంతంగా చిల్కానగర్ డివిజన్ మారిందని, ప్రాంతం కూడా దిన దిన అభివృద్ధి చెందుతున్న విషయాన్ని తెలుసుకున్న పెద్ద పెద్ద సూపర్ మార్కెట్ ల యాజమాన్యం ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం నిజంగా కూడా చాలా సంతోషదాయకమని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ సభ్యులు, బిగ్ బాస్కెట్ యాజమాన్యం కృష్ణ, సంతోష్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.



# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 9 (నిజం చెపుతాం)మల్లాపూర్ వి ఎన్ ఆర్ గార్డెన్ లోఉప్పల్ సర్కిల్ కి చెందిన 320 కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ ద్వారా పేదింటి వారికి దోహదపడుతుంది అని ఈ పథకం చాలా మంచి పథకం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వాణి రెడ్డి కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి శాంతి సాయి జెన్ శేఖర్, ప్రభుదాస్, బన్నాల గీత ప్రవీణ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలి

**- వర్షం సైతం లెక్కచేయ్యకుండా కొనసాగిన కార్మికుల సమ్మె**
**- కార్మికులకు వేతనాలు పెంచాలి**
**- సమ్మె కు మద్దతు తెలిపిన బారస నియోజకవర్గ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్**



తలమడుగు జులై 10( నిజం చెపుతాం ప్రతినిధి) : కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ఉన్న చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షం లో కార్మిక వర్గాలు కలసి త్వరలోనే పెద్ద ఎత్తున నిరవారధిక సమ్మెకు దిగడం జరుగుతుంది అని కేంద్ర ప్రభుత్వన్ని హెచ్చరించారు సీఐటీయూ జిల్లా ఉ పాధ్యక్షులు లింగాల చిన్నాన్న బుధవారం దేశ వ్యాప్తంగా కార్మిక సమ్మెలో భాగంగా తలమడుగు మండల కేంద్రం లో వివిధ రంగాల కార్మికుల తో కలసి వర్షాన్ని సైతం లెక్క చెయ్యకుండా సమ్మె నిర్వహించారు ఈ సందర్బంగా లింగాల చిన్నాన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక అధిపతులు దోపిడీ వర్గాలకు కొమ్ము కాయడం కోసం కార్మికుల శ్రమను దోచి పెట్టాలని చూస్తుందని విమర్శించారు 29 కార్మిక చట్టాలని ఈ రోజు 4 లేబర్ కోడ్ లాగ మర్చి కార్మికుల కు తీవ్ర అన్యాయం చేసే దిశగా వెళ్తుందని ఇందుకోసం పని గంటలు పెంచడం సంఘాల ప్రాధాన్యతను తగ్గించి యాజమాన్యాలకు హక్కులు సులభతరం చేయడం అంటే కార్మికుల జీవితాలతో ఆడుకోవడమే అని అన్నారు అలాగే బారసా నియోజకవర్గ అధికార ప్రతినిధి మెట్టె కిరణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గానికి నష్టం చేసేలా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వెంటనే నిలిపి వెయ్యాలని కార్మికుల హక్కులను హరించడమే లక్ష్యంగా ఈ కోడ్లను రూపొందించారని నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికులు ఉద్యోగులు ప్రభుత్వ ప్రైవేట్ పరిశ్రమలు ఇతర అన్ని కార్మిక రంగాల హక్కులు హరిస్తాయి అన్నారు దేశంలో కార్మిక వర్గానికి నష్టం చేసేలా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వెంటనే నిలిపి వెయ్యాలని కార్మికుల పని గంటలు పెంచే ఉద్దేశ్యం తో తీసుకువచ్చిన జీవో నెంబర్ 282 ను నిలిపి వెయ్యాలని వారు కోరారు ఈ కార్యక్రమం లో అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు కళావతి లక్ష్మి ప్రేమల రమణ మంజుల తదితరులు పాల్గొన్నారు

# కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలి. పూసం సచిన్







ఇచ్చోడ జులై 09,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఇచ్చోడ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (%బూ+టూ%) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు.బుధవారం ఇచ్చోడ మండల కేంద్రం లో సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన సమ్మె లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.... కనీస వేతనం నెలకు . 26,000 చెల్లించాలి. కాంట్రాక్ట్ కార్మికులను, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి. ఉపాధిని అవుట్సోర్సింగ్ చేయడం, స్థిర-కాల ఉపాధిని తీసుకురావడం ఆమోదయోగ్యం కాదు. అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి. ఇ.పి.ఎఫ్ పెన్షన్ కనీసం రూ.9000 చెల్లించాలి. వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి. గిగ్ వర్కర్లు, మత్స్యకారులు, గృహ కార్మికులు, అతిథి కార్మికులు, స్కీమ్ వర్కర్లు, పోర్టర్లు, దుకాణదారులు, మోటారు కార్మికులు, నిర్మాణ కార్మికులు, భద్రతా కార్మికులు, హౌస్ కీపింగ్ కార్మికులు మొదలైన వారికి వైద్య సహాయం, క్రమబద్ధమైన ఆదాయం, పెన్షన్ ఉండేలా చూడాలి.ఎన్.పి.ఎస్-యు.పి.ఎస్ ని రద్దు చేసి పాత చట్టబద్ధమైన పెన్షన్ను పునరుద్ధరించాలి.. పిఎఫ్, బోనస్పై ఉ న్న అన్ని పరిమితులను తొలగించాలి. గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలి. దరఖాస్తు సమర్పించిన 45 రోజుల్లోపు ట్రేడ్ యూనియన్ను నమోదు చేసుకోవాలి. సమ్మె కార్మికుల హక్కు అని ప్రకటించిన ఐ.ఎల్.ఒ కన్వెన్షన్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలి. ఆహార పదార్థాలు, మందులు, వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై వస్తు సేవల పన్నును మినహాయించాలి. వంట గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలి.. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేయడాన్ని ఆపాలి. జాతీయ ఆస్తుల అమ్మకాన్ని నిలిపివేయాలి. ఖనిజ వనరుల తవ్వకాల ప్రతిపాదిత చట్టాన్ని సవరించాలి. బొగ్గు, ఇతర గనుల నుండి వచ్చే లాభాలలో 50 శాతాన్ని సంబంధిత కార్మికుల కోసం, ముఖ్యంగా రైతులు, గిరిజన వర్గాల సంక్షేమం కోసం కేటాయించాలి.ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామినాథన్ సిఫార్సు ప్రకారం (సి2 ప్లస్ 50) మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. విత్తనాలు, ఎరువులు, విద్యుత్తుపై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలి. పంటల బీమాను ప్రవేశపెట్టాలి. రుణ బాధ్యతను రద్దు చేయాలి. కిసాన్ మోర్చా ప్రారంభించిన చారిత్రాత్మక పోరాటం నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన అన్ని లిఖితపూర్వక హామీలను వెంటనే అమలు చేయాలి.. విద్యుత్ సవరణ చట్టం- 2022ని రద్దు చేయాలి. విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణను విరమించుకోవాలి. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి.. ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. సంవత్సరానికి 200 రోజుల ఉపాధి హామీ ఇవ్వాలి. రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలి. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి.ఈ కార్యక్రమం లో ఇచ్చోడ మండల కార్యదర్శి కన్నెపల్లి గంగయ్య,అశోక్, రవి, అంజి, సునీత, అనుసయా, సునీత లక్ష్మి పోశెట్టి తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల నిర్వహన లో బిఎల్ఓ పాత్ర కీలకం




తలమడుగు జులై 09 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పకడ్బందిగా బాధ్యతలు నిర్వర్తించాలని తలమడుగు మండల ఎమర్వో రాజ్ మోహన్ అన్నారు తలమడుగు మండల కేంద్రం లోని రైతు వేదిక లో బుధవారం బీఎల్వోలు సూపర్వైజర్లకు సిబ్బందికి ఎన్నికల నిబంధనలు నిర్వహణ తీరుపై అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఎమర్వో రాజ్ మోహన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఇందులో భాగంగానే ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8ల విచారణ, నివేదిక సమర్పించడం, బూత్ లెవల్ అధికారి యాప్ వాడకం, ఓటర్ల జాబితా శుద్ధీకరణపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆ దిశగానే ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల పరిధిలోనే విధులు నిర్వర్తించాలన్నారు. ఓటర్ జాబితా తయారీలో బూతు లెవెల్ అధికారులదే కీలక పాత్ర అని తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ పరిధి ని సర్వే చేసి కొత్త ఓటర్ల నమోదు చెయ్యాలని తప్పులు ఏమైనా ఉంటే సరిదిద్దాలని అన్ని రకాల సమాచారం యాప్ లో నమోదు చెయ్యాలని అన్నారు శిక్షణ లో నేర్చుకున్న అంశాలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమం లో డిటి ప్రభాకర్ ట్రైనర్స్ ఆయా గ్రామల బిఎల్ఓలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చలో హైదరాబాద్ బీసీ ల మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ : బీసీపిఎఫ్



సోమాజిగూడ, జూలై 9(నిజం చెప్తాం): బీసీలు అందరూ మహా ధర్నా కి సిద్ధం కావాలని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక ఎన్నికలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించాలని లేకుంటే మహాధర్నా చేస్తాం అని 15 వ తేదీన జరగబోయే మహా ధర్నాకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. రాష్ట్ర ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం లో చీఫ్ గెస్టులు గా హాజరైనా చిరంజీవులు ఐఏఎస్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ- 10 వ తేదీన జరిగే క్యాబినేట్ సమావేశంలో ఎన్నికల ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్ స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఎస్తమని చెప్పడం బీ సీ ల ను మోసం చేయడమే కాబట్టి 42% రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. 42%శాతం బీ.సి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలి. బీసీ సామాజిక వర్గా మొత్తం జనబ సర్వే నిర్వహించాలి. 33% శాతం మహిళా రిజర్వేషన్లలో కూడా బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలి. మాట తప్పి ఎన్నికలు జీ. ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బి సి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చ రిస్తున్నం. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో 42% బీసీలకు అవకాశం తప్పని సరిగా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పైన తెలిపిన డిమాండ్స్ ప్రభుత్వం అమలు చేయని పక్షాన పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని బి.సి సామాజిక ప్రజాప్రతినిధుల తో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15 వ తేది న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీ సీ బిడ్డలు వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే ఎంపీ ల వరకు రాష్టం లోని అన్ని రాజకీయ పార్టీలు, అన్ని బీసి సంఘాలు పెద్దయెత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ దేవి రవీందర్ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కర్యదర్శి ప్రనీల్ చందర్, రాష్ట్ర నాయకులు నాయకవడి యాదగిరి .సత్యం సాగర్.శ్రీనివాస్ గౌడ్.సంగన్న గున్నల అరుణ్ కుమర్ బత్సలిమైపాల్ తిరుపతయ్య సదానందం తదితరులు పాల్గొన్నారు.

# 4 లక్షల రూపాయల నిధులతో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన



అంబర్పేట్: జులై 09( నిజం చెపుతాం ) ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్పొరేటర్ మరియు స్థానిక బస్తీ ప్రజలతో కలిసి న్యూ పటేల్ నగర్ లో పర్యటించడం జరిగిందిస్థానిక బస్తీ ప్రజలు స్థానికంగా ఉన్నటువంటి సమస్యలు వీధి దీపాల సమస్య,వాహనదారులు మితిమీరిన వేగంతో వెళ్లడం వలన తరచూ ప్రమాదాలు అవుతున్నాయని కావున స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించాలనీ,అలాగే సివరేజి పనులు ముగిసిన వెంటనే నూతన సీసీ రోడ్డు ఏర్పాటు చేయించవలసిందిగా తెలియజేశారు, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ప్రదీప్ కుమార్,వర్క్ ఇన్స్పెక్టర్లు రమేష్,దుర్గ,విద్యుత్ సిబ్బంది సాయి,బిఆర్ఎస్ అంబర్పేట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి జాఫర్,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు,మహిళా నాయకులు స్థానిక బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా కొనసాగుతున్న విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర.



శేరిలింగంపల్లి, జులై 09 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ చైతన్య యాత్ర పేరుతో హైదరాబాద్ ట్యాంక్ బండ్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం దగ్గర నుండి శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ,కందిమల్లపల్లి , ఆంధ్ర ప్రదేశ్ వరకు జరుగుతున్న పాదయాత్ర విజయవంతంగా సాగుతుందనీ, ఈ కార్యక్రమంలో నాల్గవ రోజు జరుగుతున్న పాదయాత్రలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్ చెరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి పాల్గొని కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ తరపున 5000 రూపాయలు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర పాదయాత్ర విజయవంతంగా జరగాలనీ, ఈ పాదయాత్ర ద్వారా విశ్వకర్మ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుందని అన్నారు, అలాగే ఈ చైతన్య యాత్రకు ఎవరైనా పెద్దలు ఆర్థిక సహాయం చేయాలనుకుంటే విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారిని సంప్రదించాలని కోరారు, విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర విశ్వబ్రాహ్మణుల ఆర్థిక స్థావలంబనకు రాజకీయ సామాజిక సాధికారతకు కృషి చేసేందుకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఈ పాదయాత్ర నిర్వహిస్తోంది. విశ్వబ్రాహ్మణుల ఆకలి చావులు ఆత్మహత్యలు ఇకపై ఉండకూడదు అంటే మనందరం సమిష్టిగా ఉమ్మడి కార్యాచరణను రూపొందించుకొని ప్రతి ఒక్క విశ్వబ్రాహ్మణుడికి లబ్ధి చేకూరేలా మనం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాల అమలు జరిగేటట్లు ప్రతి నిరుపేద విశ్వబ్రాహ్మణుడికి న్యాయం జరిగేట్లు మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు, అడుగడుగునా విశ్వబ్రాహ్మణులను రాజకీయ చైతన్య దిశగా నడిపించేందుకు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ యువజన విభాగం విశ్వనాధుల పుష్పగిరి, రాచకొండ రాజశేఖర్, బాల నరసింహా చారి, ఆంజనేయులు ఆచారి, గుగ్గిళ్ళ సతీష్ చారి, రంజిత్ చారి మరియు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో, రాజేందర్ చారి, సునంద మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో విశ్వకర్మ సోదరులు సోదరీమణులు పాల్గొంటున్నారు.

# లంగర్ హౌస్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్...

**- రాంగ్ సైడ్ లో వచ్చిన వాహనాలకు చాలాన్లు...**
**- రాంగ్ సైడ్ వద్దు: లంగర్ హౌస్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజయ్య...**





గండిపేట్, జులై 9 (నిజం చెపుతాం): రాంగ్ సైడ్ లో వచ్చిన వాహనాలు ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొంటే ప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఉన్నాయని లంగర్ హౌస్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజయ్య తెలిపారు. బుధవారం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నగర ట్రాఫిక్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లంగర్ హౌస్ రింగ్ రోడ్డులో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ అంజయ్య మాట్లాడుతూ రాంగ్ సైడ్ లో వస్తే ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొని ప్రమాదం జరుగుతాయని, ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా కుటుంబం సభ్యులు రోడ్డున పడతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందుకోసం రాంగ్ రూట్లో రాకుండా చర్యలు తీసుకోవాలని ఇన్స్పెక్టర్ వాహనదారులకు పిలుపునిచ్చారు. సుమారు 75 వాహనాలు రాంగ్ సైడ్ లో వచ్చిన వారిని పట్టుకుని చాలాన్లు వేశారు.

# ప్రతిఒక్క మహిళా స్వయం సహాయక సంఘాలలో చేరాలి..

**-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, జులై 09 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోగల కార్పొరేటర్ వార్డ్ కార్యాలయంలో వార్డ్ లెవెల్ స్వయం సహాయక సంఘాల వారి ప్రత్యేక సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలకు రావాల్సిన వడ్డీ లేని రుణాలను 2023-2024 మరియు 2024-2025 సంవత్సరానికి గాను ప్రభుత్వం త్వరలో జమ చేయనున్నందున మహిళా సమైక్య సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సర్కిల్ పరిధిలో మంజూరైనటువంటి వడ్డీ లేని రుణాల చెక్కులను త్వరలోనే నియోజకవర్గం వారీగా పంపిణి కార్యక్రమం చేపడతామని అన్నారు. ప్రతిఒక్క మహిళా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాల సదుపాయం పొంది అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రతి నెల బ్యాంకు వారు నిర్ధారించిన సమయంలోపే రుణాలు చెల్లుంచుకోవాలని లేదంటే రుణాలకు



అర్హత కోల్పోతారని సూచించారు. అనంతరం దోమల వలన కలిగే ఆరోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరి, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్, శేరిలింగంపల్లి వార్డ్ లెవెల్ సమైక్య అధ్యక్షురాళ్లు, ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి సంబరాలు...

హుజూర్నగర్ మండలం జులై 9 నిజం చెపుతాం న్యూస్ (రూరల్)

హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో ఇందిరా మహిలశక్తి సంబరాలు భాగంగా మహిళా సంఘాలన్నీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది మహిళా సంఘం ఈ వో ఏ మాట్లాడుతూ మహిళలను ధనవంతులు చేయటం కొరకు 2024 - 25 సంవత్సరం గాను వడ్డీ లేని పావుల రుణాలు ఇచ్చినారు అలాగే ఈ సంవత్సరం కూడా మహిళలు ధనవంతులు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరుగుతుంది కావున ప్రతి ఒక్క మహిళ సంఘంలో ఉండాలని కోరినారు15- 18 వైస్ గల వాళ్లు కిషోర్ బాలికల సంఘంగా మరియు 18 నుండి 50 సంవత్సరాల వరకు మహిళా సంఘాలుగా 60 సంవత్సరాలు ఉన్న మహిళలు వృద్ధుల సంఘం గా ఏర్పాటు చేయడం జరిగినది కావున మహిళలు ప్రతి ఒక్కరు



సంఘ సభ్యులుగా ఉండాలని కోరినారు ఇటి కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ ఈవో ఏ శైలజ కోటమ్మ సంధ్య మరియు సంఘం బంధం అధ్యక్షులు మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు

# సార్విత్రిక సమ్మె లోపాల్గొన్న కార్మికఉద్యోగులు

**- శీతల రోషపతి**

హుజూర్ నగర్ జులై 9 నిజం చెపుతాం న్యూస్ టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి మాట్లాడుతూకార్మికుల ప్రదర్శనలులో మోడీ గో బ్యాక్ పెట్టుబడిదారీ వ్యవస్థ నాశించాలి లేబర్ కోడలు రద్దు చేయాలి కార్మికుల శ్రమ కార్పొరేట్లకు వద్దని నినాదాలు చేసినారు. హుజూర్నగర్ లో పరిశ్రమ ప్రాంతమైన రైస్ ఇండస్ట్రీ నుండి కార్మికులు ప్రదర్శన చేసినారు అనంతరం కార్మికుల ఉద్దేశించి శీతల రోషపతి టిడిపి హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాల సవరణ రద్దు చేయాలని లేకుంటే మరిన్ని ఉద్యమాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉంటాయని హెచ్చరించారు. భారతదేశంలో సుమారు 24 కోట్ల మంది వివిధ రకాల కార్మికులు ఉంటారని వాళ్లకి మీరు అదనంగా ఇవ్వకపోయినా ఎన్నో పోరాటాలు చేసి సాధించిన హక్కు హరించవద్దని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కొమ్ము




గాని వెంకటేశ్వర్లు గౌడ్ గుండెబోయిన ఎంకన్న యాదవ్ కంకణాల రామయ్య తమ్మిశెట్టి రాములు అమరవరం స్వరూప సుకన్య దుర్గారావు సైదులు నాగేశ్వరరావు దీనమ్మ మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ యోజన పథకం...

హుజూర్నగర్ మండలం జులై 9 నిజం చెపుతాం న్యూస్ ( రూరల్)

హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామపంచాయతీలో ఈరోజు వ్యవసాయ శాఖ అధికారి ముస్తఫా పీఎం కిసాన్ పథకమునకు దరఖాస్తు చేయడం జరిగినది ఇట్టి దరఖాస్తులను 2024 వరకు పట్టా పొందిన వారు చేసుకోవాలని కోరినారు ఇంతకుముందు 2018 లోపు పట్టాదారి వరకే పీఎం కిసాన్ డబ్బులు వచ్చేవి కానీ ఇప్పుడు 2024 వరకు పట్టా అయి ఉండి వారి పాసుపుస్తకం ఆధార్ కార్డు తీసుకొని వచ్చి నమోదు చేసుకోవాల్సిందిగా కోరినారు



# సిఐటియు వారు బందు విజయవంతం చేసినారు

మేళ్లచెరువు మండలం జులై 9 నిజం చెపుతం న్యూస్ మెల్లచెరువు మండలంలో ఈరోజు దేశవ్యాప్తంగా బందులో భాగంగా నల్లచెరువు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది తగనంతరం సిఐటియు మండల కార్యదర్శి వట్టపు సైదులు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడలు ఎత్తివేయాలి అదేవిధంగా పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలి కనీస వేతనం 26,000 ఇవ్వాలి 282 జీవోను వెంటనే రద్దు చేయాలి భద్రత కల్పించాలి ఈఎస్ఐ పిఎఫ్ అన్ని రంగాల వారికి ఇచ్చే విధంగా చూడాలని ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణ రద్దు చేయాలి రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు చెల్లించాలి అసంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి అని డిమాండ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ సాధి ఎంకన్న డివైఎఫ్ఐ



మండల కార్యదర్శి భావన ఆదినారాయణ భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు బాలాజీ నాయక్ శ్రీను నాయక్ అంగన్వాడీలు శ్రీలతకుమారి ఉప్పలమ్మ సైదులు కిరణ్ జనగ వెంకటేశ్వర్లు అన్నపుంగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ కమిటీ హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

గరిడేపల్లి జులై 9 (నిజం చెపుతాం) బుధవారం రోజు గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన హుజూర్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి రాధిక అరుణ్ కుమార్ దేశముక్ పశువులలో వివిధ రకాల వైరల్ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి, సకాలంలో దగ్గరలోని పశు వైద్యశాలకు తీసుకువెళ్లి వైద్యుడు సూచించిన విధంగా తగుమందులు వేయించాలి కోరారు. పశువుల మందులను పంపిణీ చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నందిపాటి కోటయ్య శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నట్టే జానకి రాములు కటకం వేణు నేలపట్ల వెంకటేశ్వర్లు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రఘుపతి రెడ్డి, ఎం ఎ గని పశు వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, జయసుధ, నవీన్, కుమార్, రవి,



వెంకటేశ్వర్లు, నందిపాటి నరేష్, చిలకాపిచ్చయ్య, లక్ష్మణ్, ప్రశాంత్, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారి నిర్లక్ష్యంతో నాలుగు గొర్రెలు మృతి రెండు గొర్రెలు పరారీ

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 9 నిజం చెపుతాం నిర్మల్ జిల్లా దిలవర్ మండల్ కాల్వ గ్రామంలో కురుమే సురేష్ తన ఊర్లో మందను రోజులాగానే మేపడానికి తీసుకువెళ్లే క్రమంలో కాల్వ గ్రామ చివారిలో గల ట్రాన్స్ఫార్మర్ దగ్గర పచ్చని గడ్డి కనిపించడంతో గొర్రెలు అక్కడికి ఆ యొక్క పచ్చని గడ్డినీ తినడానికి వెళ్లిన గొర్రెలు నాలుగు విద్యుత్



తీగలు తగిలి అక్కడికక్కడే మరణించడం జరిగింది ఆ యొక్క మరణించిన గొర్రెలను చూసి మరో రెండు గొర్రెలు పరారీలో ఉన్నాయని వాటికోసం సాయంత్రం వరకు గాలించిన రెండు గొర్రెలు కూడా దొరకలేదని గొర్ల కాపరి సురేష్ తెలిపారు తన గొర్రెలు కాపాడేందుకు అందుబాటులో ఉన్న సబ్ స్టేషన్ కి వెళ్తే సబ్స్టేషన్కు తాళం వేసి ఉండడంతో ఆ యొక్క గొర్ల కాపరి ఆగ్రానికి గురై అక్కడే ఉన్నా సబ్ స్టేషన్ వెళ్లగా ఐకాన్ సబ్స్టేషన్కు తాళం వేసి ఉండడంతో ఆ యొక్క గొర్ల కాపరి ఆగ్రహం వ్యక్తం చేశారు మాకు అందుబాటులో లేని అధికారిని విధుల నుంచి




తొలగించాలని విద్యుత్ శాఖ ఏ ఈ కి వినతిపత్రం అందజేశారు ఏ ఈ స్పందించి ఈరోజు సబ్స్టేషన్లో ఎవరైతే డ్యూటీలో ఉన్నారు వారిని విధుల నుంచి తొలగిస్తామని అని అన్నారు అదే క్రమంలో విధులు నిర్వహించినటువంటి అధికారిపై చర్యలు తీసుకొని యొక్క నాలుగు గొర్ల మృతికి కారణమైన అధికారిపై చర్యలు తీసుకొని ఆ యొక్క అధికారిని విధుల నుంచి తొలగిస్తామని హామీ ఇచ్చారు దీనికి కారణమైన అధికారం నుండి నాలుగు గొర్ల మృతికి కారణమైన అధికారం నుండి డబ్బులు వసూలు చేసి ఆ యొక్క గొర్ల కాపరికి న్యాయం చేస్తామని అని అన్నారు

# కార్మికుల ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కొరకు ఎంతవరకైనా పోరాడుతాం

**- కార్మిక సంఘాల నాయకులు**

గరిడేపల్లి జులై 9 (నిజం చెపుతాం)కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోకుంటే వారి హక్కుల పరిరక్షణ కోసం కార్మిక సంఘాలు అన్నీ సంఘటితమై, ఎంత వరకు అయినా తెగించి పోరాటం చేస్తామని, వెనక్కి తగ్గే సమస్య లేదని ఏఐటీయూసీ జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్ లు అన్నారు. బుధవారం రోజు దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా గరిడేపల్లి మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మెను అన్ని కార్మిక సంఘాలతో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించి విజయవంతం చేయనైనది. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ ముఖ్యంగా అంగన్వాడీలు, ఆశాలు, గ్రామపంచాయతీ వర్కర్లు వీరితో ప్రభుత్వానికి సంబందించిన అన్ని రకాల పనులు చేయించుకుంటూ, కనీస వేతనం కూడా చెల్లించకుండా, శ్రమ దోపిడీ చేస్తున్నారని, ఏ సర్వే వచ్చినా, ప్రభుత్వానికి సంబంధించి ఏ అవసరం వచ్చినా, వీరిని ఉపయోగించుకుంటూ జీతాలు ఇవ్వటంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వారు అన్నారు. బిల్డింగ్ వర్కర్స్ తమ ప్రాణాలకు తెగించి పది అంతస్తులు వరకు భవనాలను నిర్మిస్తూ, కనీసం ఇల్లు లేకుండా జీవిస్తున్నారని వారందరికీ కూడా ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల



కార్యదర్శి కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, తిరగమళ్ళ కిరణ్, కట్టా అశోక్, సిపిఎం మండల కమిటీ సభ్యులు దోసపాటి బిక్షం, దోసపాటి సుధాకర్, యానాల సోమయ్య, అంబటి బొక్షం, నందిపాటి మట్టయ్య, యానాల సుశీల, మండవ సైదులు, బోల్లేపల్లి శ్రీను ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బెజ్జం రమేష్, ఏ ఐ వై యఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కీసర నాగయ్య, యాడవెల్లి వెంకన్న, షేక్ మస్తాన్, పంగ గోవిందు, నబి ఐఎప్టియు నాయకులు కామళ్ళ శ్రీను, ఎస్ కె మీరా, నర్సింహారావు, పిట్టా గణేష్, మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఆశా వర్కర్స్ భవన నిర్మాణ కార్మికులు గ్రామపంచాయతీ వర్కర్లు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేలైన పశుగ్రాసంతో అధిక పాల ఉత్పత్తి..

**- డాక్టర్ చంద్రారెడ్డి**

రాజపేట,జూలై 9(నిజంచెపుతాం)మేలైన పప్పు జాతి పశుగ్రాసలు సాగు చేసి పాడి రైతులు లాభాలు పొందవచ్చని రాజపేట మండల పశువైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి అన్నారు. పశు గ్రాసల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని నెమిల పాల సొసైటీ భవనంలో పాడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పాడి రైతులతో ముందుగా పశుగ్రాసా వారోత్సవ ప్రతిజ్ఞ చేయించరు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ..పాడి రైతు సోదరులందరూ దాన కర్చు తగ్గించుకోవాలంటే తప్పకుండా పప్పు జాతి పశుగ్రాసాలు సాగు చేయాలని సూచించరు, స్టైల్లో,ఫూలే క్రాంతి,దశరథ గడ్డి,లేసర్నె,అలసంద,మునగ వంటి పప్పు జాతి పశు గ్రాసాలు సాగు చేసి పశువులకు నేత ఇవ్వడం ద్వారా 20 శాతం నుండి 25 శాతం మాంసకృతులు ఉండి, దానకర్చు తగ్గించడమే కాకుండా పాలలో వెన్న శాతం,పాల ఉత్పత్తి, పశువు యొక్క వ్యాధిని తట్టుకునే శక్తి మరియు పాడిపశువులు సరైన టైంలో ఏదోకొచ్చి కట్టే అవకాశాలు ఎక్కువ ఉంటాయని



తెలియజేశారు.ఈ అవగాహన సదస్సులో రాజాపేట మిల్క్ చిల్లింగ్ సెంటర్ మేనేజర్ శేఖర్, రాములు,నెమిల పాల సొసైటీ చైర్మన్ రాజు,మరియు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భోజనానికి వస్తున్నానని అమ్మకు ఫోన్ చేసి..

భోజనానికి ఇంటికి వస్తున్నానని తల్లికి ఫోన్ చేసి చెప్పిన ఒక యువ వైద్యుడు కొద్దిసేపటికే వంతెనపై నుంచి నీటిలోకి దూకిన ఘటన ముంబైలో తీవ్ర కలకలం రేపింది. ఆసుపత్రి నుంచి ఇంటికి బయలుదేరిన ఆయన మార్గమధ్యలో ఈ తీవ్ర నిర్ణయం తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.ముంబైలోని ప్రఖ్యాత జేజే హాస్పిటల్‌లో పనిచేస్తున్న డాక్టర్ ఓంకార్ (32) జూలై 7వ తేదీ రాత్రి విధులను ముగించుకుని కారులో ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో తన తల్లికి ఫోన్ చేసి భోజనానికి వస్తున్నట్లు తెలిపారు. అయితే, రాత్రి సుమారు 9:40 గంటల సమయంలో ముంబైని నవీ ముంబైతో కలిపే అటల్ సేతు వంతెనపై తన కారును ఆపారు. ఆ తర్వాత ఒక్కసారిగా వంతెన పైనుంచి నీటిలోకి దూకేశారు.గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, వంతెనపై ఆపి ఉన్న కారును, అందులోని ఐఫోన్‌ను గుర్తించారు. కారు రిజిస్ట్రేషన్ నంబర్ ఆధారంగా ఆ వ్యక్తి డాక్టర్ ఓంకార్‌గా నిర్ధారించారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోకపోతే మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదు

**- బోలగాని జయరాములు**




ఆలేరు జూలై 9 (నిజం చెపుతాం)కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ బుధవారం నాడు ఆలేరు పట్టణంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలతో ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా చేతివృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు మాట్లాడుతూ,నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల వెనుక కార్మికులను కార్పొరేట్ శక్తులకు బానిసలుగా మార్చే కుట్ర దాగి ఉందని.ఈ కోడ్లు కార్మికుల జీతాల పెంపు,హక్కుల కోసం పోరాడే సామర్థ్యాన్ని కించపరిచేలా ఉన్నాయి.8 గంటల పని హక్కును కూడా కాలరాస్తూ,కార్మికులను సమ్మె చేయకుండా అణగదొక్కే విధంగా తయారు చేయబడ్డాయని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఈ కోడ్లను వెంటనే వెనక్కి తీసుకోకపోతే కార్మిక వర్గ ఆగ్రహానికి మోడీ ప్రభుత్వం గద్దె దిగే రోజు దగ్గరలోనే ఉందని జయరాములు హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ,సీఐటీయూ,ఐఎఫ్‌టీయూ,ఏఐకేఎంఎస్,సిపిఎం,సిపిఐ ,ఆవాజ్,గీత కార్మికులు,హమాలీ సంఘాలు,అంగన్వాడి కార్యకర్తలు,గ్రామ పంచాయతీ సిబ్బంది,మున్సిపల్ కార్మికులు,ఆటో కార్మికులు తదితర సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్మిక నాయకులు చెక్క వెంకటేష్,ఆలేటి అనిల్,పద్మ సుదర్శన్,మోరిగాడి రమేష్,కేమిడి ఉప్పలయ్య,ఎం.ఏ. ఇక్బాల్,దూపటి వెంకటేష్,మామిడాల సోమయ్య,వడ్డేమాన్ బాలరాజు,పల్లె శీను,మొరిగాడి చంద్రశేఖర్,బొమ్మకంటి బాలరాజు,మామిడాల బాల మల్లేష్ తదితరులు మాట్లాడారు.ఇంకా అనేక సంఘాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని మోడీ ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు.

# మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..ఇంజ నరేష్




రాజపేట,జూలై 9(నిజంచెపుతాం) తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క 54వ జన్మదినం సందర్భంగా. ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇంజ నరేష్ ఆధ్వర్యంలో, రాజపేట మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు బుధవారం ములుగులోని తన క్యాంపు కార్యాలయంలో కలసి శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని భగవంతుని ఆకాంక్షించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాలోతు విట్టల్ నాయక్,బాలరాజు,మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్, అధ్యక్షుడుబల్ల మహేష్,కేదారి గౌడ్ మరియు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆలేరు మండలంలో బీఎల్వోలు,సూపర్వైజర్లకు శిక్షణా తరగతులు



ఆలేరు జూలై 9 (నిజం చెపుతాం) భారత ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని బూత్ లెవెల్ ఆఫీసర్లు మరియు బీఎల్వో సూపర్వైజర్లు కోసం ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించబడ్డాయి.ఈ శిక్షణలో ఎన్నికల ప్రక్రియలో వారి పాత్ర,ఓటర్ల జాబితా సవరణ,కొత్త ఓటర్ల నమోదుపై విధులు మరియు ఎన్నికల నిర్వహణలో పాటించవలసిన నియమ నిబంధనలపై వివరణాత్మకంగా మంతనాలు జరిగినట్లు తెలిసింది.విజయవంతమైన పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో బీఎల్వోల పాత్ర అత్యంత కీలకం అనే విషయాన్ని అధికారులూ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ నేతృత్వం వహించారు.సంఘటిత శిక్షణలో బీఎల్వోలు,సూపర్వైజర్లు ప్రాక్టికల్ సూచనలను స్వీకరించి తమ బాధ్యతలపై అవగాహన పెంచుకున్నారు.

# శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరి దేవస్థానంలో గిరి ప్రదక్షణ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 09 (నిజం చెపుతాం) తెలంగాణ యాదాద్రి తిరుమలలోని ప్రసిద్ధ స్వర్ణగిరి దేవస్థానంలో జూలై 13 ఆదివారం నాడు ఉదయం 6 గంటలకు గిరి ప్రదక్షణ కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించనున్నారు.ఈ రోజు శ్రీ వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం అయిన శ్రావణ నక్షత్రం కావడంతో,విశేషంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి భక్తుల భారీగా హాజరు కానున్నారు.ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ భక్తులకు ముందస్తు సమాచారం విడుదల చేసింది.గిరి ప్రదక్షణలో మహిళా భక్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నామని,మహిళలు 10 నుంచి 20 మంది వరకు ఒకే రకం చీరలు ధరించి గుంపులుగా రావాలని కోరారు.ప్రతి గ్రూప్ వేర్వేరు రంగుల చీరలు ఎంచుకోవచ్చు.మహిళల కోలాటాలతో గిరి ప్రదక్షణ ప్రారంభమవుతుంది.ఇక చిన్నపిల్లల కోసం ప్రత్యేకంగా శ్రీకృష్ణుడు,శ్రీరాముడు,శ్రీ వెంకటేశ్వర స్వామి,సత్యభామల వేషధారణలు ప్రోత్సహించబడతాయి.ఇత భక్తులు కూడా హిందూ సాంప్రదాయ దుస్తులతో రాగలరని నిర్వాహకులు తెలియజేశారు.ప్రత్యేక శోభతో నిర్వహించబడనున్న ఈ గిరి ప్రదక్షణలో పాల్గొనాలనుకునే భక్తులు వేకువజామునే దేవస్థానానికి చేరుకోవాలని,పరిపూర్ణ నిబద్ధతతో పాల్గొనాలని స్వర్ణగిరి దేవస్థానం కోరుతోంది.

# ఉప్పుగడ్డ జామే మసీద్ పునః నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**- ఎమ్మెల్యే ఆది శ్రీనివాసును కోరిన ముస్లిం మైనార్టీ సోదరులు**



వేములవాడ,జులై 09,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధిలో ఉన్న జామే మసీద్ కు విచ్చేసిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శీనన్నను జామే మసీద్ అధ్యక్షులు నవాబ్ ఖాన్ శాలువాతో సత్కరించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ రజాక్ మరియు జామే మసీద్ పున నిర్మాణానికి నిధులు మంజూరు చేపించి ఇవ్వగలరని కోరడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వక్ఫ్ బోర్డు చైర్మన్ తో ఫోన్లో మాట్లాడి త్వరలో సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు మైనార్టీ శాఖ మంత్రివర్లతో మాట్లాడి నిధులు మంజూరూ చేపిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జామే మసీద్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ మోసిన్. క్యాషియర్ సయ్యద్ షబ్బీర్ మరియు కమిటీ సభ్యులు. నసిర్ యూసుఫ్ షరీఫ్.రహూఫ్ ఖాన్. షరీఫ్. బాబా. కైఫ్. సోహెల్ ఖాన్ మరియు కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎస్.కె. సాబీర్. మరియు వేములవాడ పట్టణ ముస్లిం అధ్యక్షుడు మహమ్మద్ అక్రమ్ ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

**-నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



రామన్నపేట జూలై 9 (నిజం చెపుతాం)రామన్నపేట మండలంలోని సిరిపురం, కొమ్మాయిగూడెం, రామన్నపేట మండల కేంద్రం, దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ, ఎన్నారం, కుంకుడుపాముల గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి పేదవారికి ఇండ్లు కట్టించాలనే చిత్తశుద్ధితో ప్రభుత్వం ఉందని,ఇందిరమ్మ రాజ్యాంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల నేరవేరుతుందని అన్నారు. గడిచిన ప్రభుత్వంలో ఇండ్లు కట్టించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలు లేవు ప్రతి పేద వాడికి మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.

# వేములవాడ టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్ అసోసియేషన్ బోనాల పండుగ

**- హాజరైన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు**



వేములవాడ,జులై 09,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణానికి చెందిన టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ - మైసమ్మ తల్లి అమ్మవార్లకు ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ వారు బోనాల మహోత్సవం నిర్వహించడం చాలా శుభప్రదం అని పేర్కొన్నారు. వారి వ్యాపారాలు, కుటుంబాలు మంచిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. ఈ వేడుకలో మాజీ సెస్ డైరెక్టర్లు రామతీర్థపు రాజు, గజానంద రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేష్, జోగిని శంకర్, ముద్రకోల వెంకటేశం, నాయకులు నరాల దేవేందర్, నీలం శేఖర్, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, వాసాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మల్లేశం, సుంకపాక రాజు, రాజేందర్, గోస్కుల రవి, మాడిశెట్టి కృపాల్, మంతె సందీప్, రాకేష్, బియ్యాల ప్రమోద్, డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు వాసాల మధుసుదన్, ఉపాధ్యక్షులు వెంకటేష్, సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఆలేరు లో కళాజాత ప్రదర్శన



ఆలేరు జూలై 9 (నిజం చెపుతాం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా,జిల్లా కలెక్టర్ ఆదేశాలతో,అడిషనల్ కలెక్టర్ సూచనల మేరకు ఆలేరు పట్టణంలోని పోచమ్మ గుడి వద్ద బుధవారం నాడు తెలంగాణ సాంస్కృతిక సారథి యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కళాకారులు,రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం చేపడుతున్న అనేక పథకాలను కళారూపంలో ప్రదర్శించారు.మహిళలకు అవగాహన కలిగేలా పథకాల అవసరాన్ని స్పష్టంగా వివరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తోంది.అనేక సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయి.ఇప్పటికే ఏర్పాటైన మహిళా సంఘాల ద్వారా బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించాలి.ఇంకా గ్రూపుల్లో చేరని మహిళలు ఉంటే వారిని కూడా సంఘాల్లో చేర్చి,వారికి రుణం అందించాలనీ,ఇందిరమ్మ ఇల్లు మంజూరైనా నిర్మించలేని వారిని గుర్తించి,సంఘాల ద్వారా వారికి సహాయం అందించాలి.రుణాలను వృథం చేయకుండా చిన్న వ్యాపారాలు ప్రారంభించి లాభదాయకంగా మార్చుకోవాలని పేర్కొన్నారు.ఇదే సందర్భంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆర్పీ లచే టౌన్ లెవెల్ ఫెడరేషన్ మీటింగ్ కూడా నిర్వహించబడింది.ఈ సమావేశానికి కమ్యూనిటీ ఆర్గనైజర్ పి.సువర్ణ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్,వార్డ్ ఆఫీసర్లు,ఆర్పీలు మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి





**- వి వో ఏ మొకానపెల్లి అంజలి-దేవరాజు**

చందుర్తి జూలై 9(నిజం న్యూస్)చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఇందిరా మహిళ శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కిష్టంపేట వి వో ఏ మొకానపెల్లి అంజలి-దేవరాజు అన్నారు. ప్రభుత్వాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు అనేక పథకాలు తీసుకొచ్చిందని, స్వయం ఉపాధి, బ్యాంకు లింకేజి రుణాలు, వడ్డీ లేని రాయితీ రుణాలు, ఆర్టీసీ బస్సు ల కోసం పెట్టుబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల మరమ్మతు చేయడంతో పాటు పలు కార్యక్రమాలు మహిళల ద్వారానే చేపడుతుందన్నారు. ఈ అవకాశాలు వినియోగించుకోని ఆర్థికంగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమం లో కిష్టంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్శరాములు, వి వో అధ్యక్షురాలు ఉగిలే జోష్ణ-ప్రభాకర్, గ్రామ మహిళా సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

# సుభాష్ నగర్ గల్లీ మైసమ్మ బోనాల పండుగకు హాజరైన చల్మెడ



వేములవాడ,జులై 09,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ గల్లీ మైసమ్మ బోనాల పండుగకు బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు , సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చల్మెడ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సుభాష్ నగర్ లో గల్లీ మైసమ్మ అమ్మవారికి వార్డు ప్రజలు అందరూ కలిసి బోనాల పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. ఈ వేడుకలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేష్, ముద్రకోల వెంకటేశం, నాయకులు నరాల దేవేందర్, నీలం శేఖర్, కొండ నర్సయ్య, చింతలటానం నవీన్, వాసాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మల్లేశం, గోస్కుల రవి, మంతె సందీప్, గోపు మధు, బియ్యాల ప్రమోద్, తదితరులు ఉన్నారు.డ

# 21వ వార్డులో కేదారేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆది

**- కోయల్ కార్ మస్తాన్,కాంగ్రెస్ పార్టీ 21 వ వార్డు ఇంచార్జ్**

వేములవాడ,జులై 09,(నిజం చెబుతాం) వేములవాడ పట్టణం 21 వ వార్డు శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం శ్రీ కేదారేశ్వర ఆలయ అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు అట్లాగే వెనుకబడిన వేములవాడ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.బుధవారం వేములవాడ పట్టణంలోని 19,20,21, 22,వార్డుల్లో 54 లక్షలతో సైడ్ డ్రైన్, సీసీ రోడ్లు మరియు సీసీ కల్వర్టుల నిర్మాణనికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.. గుడి చెరువులో, మూల వాగులో మురికి నీరు కలవకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు..రెండు సార్లు రాజన్న దేవస్థాన ఛైర్మెన్ గా పని చేసి,రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ చేయడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానట్లు తెలిపారు.గత ప్రభుత్వం ఏటా వంద కోట్ల ఇస్తామని రాజన్న భక్తలను మోసం



చేసిందని తెలిపారు. ఇటి కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు పుర ప్రముఖులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పు తండా వాసుల సీత్లా భవాని పండుగ ఉత్సవాలు

నెక్కొండ మండలం (టీ. కే తండా ) జులై 09 (నిజం చెపుతాం న్యూస్ ):ఉప్పు తండా వాసులు బంజారాలా మొట్ట మొదటగా పూజింపబడే అమ్మవారు సీత్లా భవానిని పూజారి భూక్యా ఈర్య అధ్యక్షతన, గ్రామ పెద్దలు వంకుడోత్ సామ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. సీత్లా భవాని అనేది ప్రకృతి దేవత, వ్యాధులు, ముఖ్యంగా మహమ్మారులను, పశు వ్యాధులను తొలగించడం, కుటుంబ, పశుపంపద ఆరోగ్యాన్ని, సౌభాగ్యాన్ని కలిగించడం కోసం ఆరాధించబడేది .ఏడుగురు దేవతలు (మేరమ్మ, త్వళ్జ, సీత్లా, అంబా భవాని, హింగ్లా, ద్వాళాంగర్, కంకాళీ) తోపాటు వారి తమ్ముడు లుకద్యా దేవుడిని కూడా పూజిస్తారు.దీనికి ముఖ్య ఉద్దేశం పశుపంపదకు వ్యాధులు, స్తంభం రాకుండా చేయడం,వర్షాలు సమయం పేరుగా కురవడం, పంటలు పండడంపశువులు ఆరోగ్యంగా పెరగడం, పశుసంపదకు గాలి వ్యాధులు రాకుండా ఉండడం కొరకు గోర్



బంజారాలు పూజిస్తారని చెప్పారు అందులో భాగంగా, భూక్యా రవి, భద్రు, తుల్చా,వంకుడోత్ బాలు, వంకుడోత్ నార్యా, బావుసింగ్, వీరన్న, వెంకన్న, చంద్రు, రమేష్, పిల్లలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఘనంగా హాజ్రత్ ఫసి హుద్దీన్ రహమతుల్లాహి అలైహీ గారి 46వ ఉర్సు ఉత్సవం

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 9(నిజం న్యూస్) నర్సంపేట పట్టణంలో హాజ్రత్ ఫసి హుద్దీన్ రహమతుల్లాహి అలైహీ గారి 46వ ఉర్సు ఉత్సవాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలను షేక్ షరీఫ్, సోని, మహ్మద్ ఆఫీజ్ పూజారి, షేక్ ఫాక్రుద్దీన్ మరియు ఖాజా మైనోద్దీన్ గారి ఆధ్వర్యంలో భక్తి పరవశంతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు, దర్గా సందర్శనలతో పాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు విశేషంగా పాల్గొని ఆధ్యాత్మికతను పంచుకున్నారు. భక్తులంతా శాంతి, సౌభ్రాత్రత, సమానత్వ సందేశంతో ఉత్సవాన్ని స్మరణీయంగా మార్చారు.



# 4లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**- నర్సంపేటలో ప్రదర్శన నిర్వహించిన ఎం సిపిఐ (యు) ,ఏఐసిటియు నాయకులు లి**

**- కార్మిక వర్గ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 9(నిజం న్యూస్) కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కో డ్ ల ను వెంటనే రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కార్మికవర్గం చేపట్టిన సార్వత్రిక సమ్మెకు ఎం సిపిఐ (యు) ,ఏఐసిటియు సంపూర్ణ మద్దతు తెలిపింది .9 న సమ్మెకు మద్దతుగా నర్సంపేటలో ప్రదర్శన నిర్వహించారు .ఈ సందర్భంగా ఎం సిపిఐ యు రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా , డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి , జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోట్లను వెంటనే రద్దు చేయాలని ,పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలన్నారు . ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ తక్షణమే ఆపాలని ,స్కీం వర్కర్ల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు . కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు . భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి .



రవాణా రంగ కార్మికులకు శాపంగా మారిన జీవో నెంబర్ 21ని వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు .మున్సిపల్ కార్మికుల జీవిత భద్రతకు ప్రశ్నార్థకంగా మారే ఆప్కాస్ రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి . కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను వెంటనే విడనాడాలన్నారు . ఈ కార్యక్రమంలో జన్ను అజయ్ ,గణిపాక బిందు మైదం పద్మ , గజ్జి అరుణ , దొమ్మాటి మల్లయ్య , లక్ష్మి , సాంబ ,కోమల ,పిట్టల పద్మ తదితరులు పాల్గొన్నారు .

# సమ్మెలో పాల్గొంటున్న సింగరేణి కార్మిక వర్గానికి ధన్యవాదాలు..

రామగుండం జూలై 9, (నిజం న్యూస్)సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదికకేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోట్స్ కు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొన్న వారికి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా..2 ఇంక్లైన్ గని వద్ద జరిగిన నిరసన ఆందోళన కార్యక్రమాన్ని నిర్దేశించి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక కో కన్వీనర్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, హెచ్ ఎం ఎస్ నాయకులు రామచందర్,ఏ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు జీ రాములు,టీ ఎస్ యు ఎస్ నాయకులు పోగుల శేఖర్,టీ ఎన్ టీ యు సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండలు. మాట్లాడుతూ...కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడిదారి వర్గమైన కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచుకునేందుకు వీలుగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తూనే, దేశంలో అమలవుతున్నటువంటి 44 కార్మిక చట్టాలను 29 కార్మిక చట్టాలుగా మార్చి 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్స్ గా తీసుకొచ్చి ఈ నాలుగు లేబర్ కోడ్స్ లో పని భద్రత లేకపోవడం ట్రేడ్ యూనియన్లు పెట్టుకునేటువంటి స్వేచ్ఛ లేకపోవడం వారానికి 70 గంటల పని విధానం తీసుకురావడం కార్మికుల కోరికలు డిమాండ్లు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా, ద్వైపాక్షిక ఒప్పందాల ద్వారా.. అమలుపరచుకునే విధానానికి స్వస్తి పలికి నాలుగు లేబర్ కోడ్స్ కు కేంద్ర ప్రభుత్వం బడా పెట్టుబడిదారి వర్గానికి పూర్తి స్వేచ్ఛ నిచ్చి,కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే



విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని పరిశ్రమల్లో.. పనిచేస్తున్న కార్మిక వర్గం మోడీ ప్రభుత్వానికి హెచ్చరికగా,ఈ సమ్మెను చేపట్టిందన్నారు.ఈ సమ్మె ద్వారా కార్మిక వర్గ హెచ్చరికను మోడీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకుండా మరింత పదునుగా ఈ చట్టాలను అమలుపరిచినట్లయితే,రాబోయే కాలంలో మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని,సమ్మె ద్వారా రుజువు అవుతుందన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో..సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఈ నరేష్ ,మాతంగి రాయమల్లు, ఈదునూరి రామకృష్ణ,దామోదర్ రెడ్డి,రాయపోషం,ఎం రామస్వామి,ఎస్ ప్రసాద్,కిరణ్,చింతల శేఖర్,ఎం దుర్గయ్య,రవికుమార్, ప్రభాకర్,రాజనర్సు, సొందిళ్ళ స్వామి,కొండ శ్రీనివాస్,కొమరయ్య. తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు నోట్ బుక్కులు పెన్స్ పంపిణీ

**- డా.కొంగలి శ్రీకాంత్**

జడ్చర్ల జులై 9 (నిజం చెపుతాం)జడ్చర్ల మండలం గోలపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో కొంగలి శ్రీకాంత్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 40 మంది చిన్నారులకు నోటి బుక్కులు పెన్నులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్ చిన్నారులకు నోట్ బుక్స్ మరియు పెన్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకటేష్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పండు రంగాచారి కొండెడు మాజీ ఉ ప సర్పంచ్ తిరుపతి ముదిరాజు అడ్వకేట్ కౌసర్ గ్రామ నాయకులు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీను నర్సింలు





దశరథ్ నాయక్ హాతిరాం నాయక్ రాజేంద్ర గౌడ్ మరియు రామస్వామి తదితరులు పాల్గొన్నారు..

# మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎం.పి.టి.సి హాలవత్ సురేష్

కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 9(నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ధనసరి అనసూయ (సీతక్క) గారికి పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎం.పి.టి.సి హాలవత్ సురేష్ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "పేదల పక్షపాతిగా, మహిళల హక్కుల కోసం పోరాడుతున్న ధీరవనిత అయిన సీతక్క గారు ప్రజల మనసుల్లో అపారమైన ప్రేమను సంపాదించారు. మావోయిస్టుగా జీవితాన్ని ప్రారంభించి,



అనంతరం రాజకీయాల్లోకి ప్రవేశించి, నేటి వరకు ప్రజల కోసం నిస్వార్థంగా సేవ చేస్తూ ఆదర్శనీయ నాయకురాలిగా నిలిచారు. ఆమె జీవితం ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తోంది. అలాంటి గొప్ప ప్రజా సేవకురాలి పుట్టినరోజును పురస్కరించుకుని ఆమె నిండు నూరేళ్ళ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని, ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను." అని పేర్కొన్నారు.అంతేకాక, మహిళా సంక్షేమం, విద్య, ఆరోగ్యం, గిరిజన హక్కుల పరిరక్షణలో ఆమె చేసిన సేవలు మరవలేనివని ఆయన ప్రశంసించారు.

# ఎనిమిది సబ్ స్టేషన్లు మంజూరు...

మహబూబాబాద్, జూలై.09, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్( నిజం న్యూస్) వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కొత్తగా మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో 8 సబ్ స్టేషన్ లు మంజూరు అయ్యాయని, పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని %ూ%. విజేందర్ రెడ్డి సూపెరింటెండింగ్ ఇంజనీర్ నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు డిమాండ్ కు అనుగుణంగా అవసరం ఉన్న మేరకు కొత్తగా సబ్ స్టేషన్ లు నిర్మిస్తున్నామని, భవిష్యత్తులో ఎటువంటి లోవోల్టేజ్ సమస్య ఉండదని సమర్థవంతంగా విద్యుత్ పంపిణీ మరింత మెరుగుపడుతుందని వివరించారు . మౌలిక వసతుల అభివృద్ధికి అనుగుణంగా కొత్తసబ్ స్టేషన్ ల రాకతో రైతులకు, వినియోగదారులకు అంతరాయాలు తగ్గుతాయని స్పష్టం చేశారు . పొడవాటి ఫీడర్లు ఉండవని , ఫీడర్ నష్టాలు తగ్గుతాయని తెలిపారు . ఉన్న సబ్ స్టేషన్ల పై లోడ్ భారం తగ్గుతుందని, తద్వారా మెరుగైన, నిరంతరాయ సరఫరా అందించగలుగుతామని చెప్పారు . నిరంతరం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను తీర్చడానికి, ఈ నూతన సబ్ స్టేషన్ లు భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.ఈ నూతన సబ్ స్టేషన్ ల వలన, నూతన వ్యవసాయ



కనెక్షన్ లు త్వరిత గతిన మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని తెలియచేశారు. సాగు, గృహ, వాణిజ్య అవసరాల కోసం, వినియోగదారులకు ఆర్థికంగా పరిపుష్టం కావడానికి కొత్త సబ్ స్టేషన్ లు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు. ఇందులో %ాజూాణూా% అనుసంధానం వంటి ఆధునిక సాంకేతికతను అమలు చేయడం జరుగుతుందని , రియల్ టైం ఫీడర్ మానిటర్ ఉంటుందని , విద్యుత్ సంబంధిత పూర్తి సమాచారం తెలుసుకునే వీలుంటుందని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఇప్పుడేం చెబుతుంది?: కవిత...

గుజరాత్‌లో మరో వంతెన కూలిన ఘటనపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ఈ ప్రమాదాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ గొప్పగా చెప్పుకునే 'గుజరాత్ మోడల్', 'డబుల్ ఇంజన్ సర్కార్' పనితీరు ఇదేనా అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్

జడ్చర్ల జూలై9, (నిజం చెపుతాం) బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మ పేట మున్సిపల్ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు మహిళా సంఘాల మహిళలు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో వివిధ రకాల పిండి వంటలు మరియు ప్లాస్టిక్ నివారణ కోసం వివిధ పద్ధతులు, బట్ట సంచులు, అల్లికలు, మొదలైనవి మెప్మా సిబ్బంది స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోనేటి పుష్పలత చైర్ పర్సన్ మరియు జి లక్ష్మారెడ్డి కమిషనర్ , వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక రామ్మోహన్ మరియు కౌన్సిల్ సభ్యులు, సతీష్ కుమార్, కుమ్మరి రాజు, చైతన్య చౌహాన్, ఉమా శంకర్ గౌడ్, బుక్క మహేష్, గుంటికాడి చైతన్య, జ్యోతి కృష్ణారెడ్డి, సుంకసారి రమేష్, రహీం,కోట్ల ప్రశాంత్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్స్ , బిల్ కలెక్టర్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది మహిళా మణులు వివిధ రకాల రుచికరమైన వంటకాలను ప్రజాక్షేత్రంలో ప్రజలకు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ వీధి వ్యాపారులకు, ప్రోత్సాహంగా ఉండేందుకు మనమందరము మార్కెటింగ్ చేయాలి





మరియు ప్రభుత్వం తరఫున వారికి లోను సదుపాయాలను కూడా కల్పిస్తామని ప్రజలకు తెలియజేయడం జరిగినదిలిలి.

## బహిరంగ సభ విజయవంతం



**- మహబూబాబాద్ జిల్లాలో నిన్న జరిగిన బహిరంగ సభల విజయవంతం పై ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ %డ% ఎంపీ బలరాం నాయక్ ల మీడియా సమావేశంలి**

మహబూబాబాద్ జులై 09. టౌన్ రిపోర్టర్,హెచ్చు ప్రవీణ్ (నిజాం న్యూస్ )మహబూబాబాద్ జిల్లాలో నిన్న జరిగిన అభివృద్ధి సంక్షేమం పథకాల ప్రారంభోత్సవం విజయవంతంపై మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ ఎంపీ బలరాం నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహబూబాద్ శాసనసభ్యులు డా"భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో నిన్న జరిగిన రెండు అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ సభలు తెలంగాణలో కొత్త చరిత్రను సృష్టించింది. ఎక్కడ జరగని విధంగా కనివిని ఎరగని రీతిలో నాయకులు , కార్యకర్తలు సభను విజయవంతం చేశారు..అంతేకాకుండా సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించడానికి జిల్లాకు విచ్చేసిన మంత్రి వర్గానికి ,ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి గారికి, ఇక్కడికి విచ్చేసిన నాతోటి ఎమ్మెల్యేలకి ప్రత్యేక ధన్యవాదాలు. సగం ప్రభుత్వ యంత్రాంగాం మన జిల్లకు రావడం చాలా గర్వించదగ్గ విషయం. అంతేకాకుండా మానుకోటకు అభివృద్ధి చేయడానికి నాకు గొప్ప అవకాశం ఇచ్చి ఎన్నో సంక్షేమ పథకాలను నా సొంత జిల్లాకు అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది నిన్న జరిగిన రెండు బహిరంగ సభలను

## రీయింబర్స్మెంట్ ఫీజులను విడుదల చేయాలి.

**- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు...**
**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్.**




మహబూబాబాద్,జులై, 9, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్ )రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ ఫీజు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని మహబూబాబాద్ జిల్లా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో పిడిఎస్యు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ ఫీజు బకాయి విషయంలో స్పందించకుండా విద్యార్థులకు మొండిచేయి చూపిస్తుందని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ అన్నారు. గత 3 సంవత్సరాల నుంచి విద్యార్థులకు రావాల్సిన ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన రియంబర్స్మెంట్ ఫీజును, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవా, జీవన్, శేషు కుమార్, హెూమ్ జి, ఉదయ్, బాలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం దరఖాస్తుల గడువు జూలై 12 వరకు పొడిగింపు..



రామగుండం జూలై 9, (నిజం న్యూస్) సింగరేణి సి.ఎం.డి ఎన్. బలరామ్సింగరేణి ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ గడువును,ఈనెల 12 వ తేదీ వరకు పొడిగించినట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు.దరఖాస్తుల స్వీకరణ కు గతంలో ఇచ్చిన గడువు జూలై 7.న ముగిసిపోయింది.అయితే అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు,ఈ నెల 12 వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.గతేడాది 140 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా..వీరికి ఒక్కొక్కరికి సింగరేణి సంస్థ లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహక నగదును అందజేసింది వీరిలో 20 మంది మెయిన్స్ లోనూ పాసై ఇంటర్వ్యూకి ఎంపిక కాగా,వారికి కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహకాన్ని అందించింది.ఇదే విధంగా ఈ ఏడాది కూడా తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించాలని, నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి

**- బయ్యారంలో కార్మిక సంఘాల సమ్మె**





బయ్యారం :జులై.09(నిజం చెపుతాం) దేశవ్యాప్త కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం బయ్యారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు వరకు కార్మికుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం నిర్వహించారు. అనంతరం మెయిన్ రోడ్డుపై కార్మికుల నిరసన కార్యక్రమం చేపట్టి కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని నినాదించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి కార్మిక సంఘ నాయకులు టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, సిఐటియు జిల్లా నాయకులు వల్లాల వెంకన్న, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సారిక శ్రీను, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కె మదర్ ల్లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు స్కీం వర్కర్లకు కనీస వేతనం 26,000 చెల్లించాలని వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు ఉపాధిని అవుట్సోర్సింగ్ చేయడం స్థిర-కర ఉపాధిని తీసుకురావడం ఆమోదైర్యం కాదని అన్ని రకాల కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని అన్నారు, ఈపీఎఫ్ పెన్షన్ కనీసం 9000 రూపాయలు చెల్లించాలని వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు స్కీం వర్కర్లకు మోటర్ కార్మికులకు నిర్మాణ కార్మికులకు వైద్య సహాయం క్రమబద్ధమైన ఆదాయం పెన్షన్ ఉండేలా చూడాలని అన్నారు. ఒక కార్మిక సంఘం ఏర్పాటు చేసుకోవాలని లేబర్ కమిషన్ ముందు దరఖాస్తు సమర్పించిన 45 రోజుల్లోపు ట్రేడ్ యూనియన్ నమోదు చేసుకోవాలి ,అలానే సమ్మె కార్మికుల హక్కు అని ప్రకటించిన ఐఎల్ఓ కన్వెన్షన్ లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేశారు. ద్రవ్యోలుభాన్ని నియంత్రించాలని ఆహార పదార్థాలు మందులు వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై వస్తు సేవల పన్నులు మినహాయించాలని అన్నారు. వంటగ్యాస్ పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంఖాన్ని తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రిక చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు రంగానికి బదిలీ చేయడం ఆపేయాలని జాతీయ ఆస్తుల అమ్మకాలను నిలిపేయాలని ఖనిజ వనరుల తవ్వకాల ప్రతిపాదన చట్టాన్ని సవరించాలి. బొగ్గు ఉత్పత్తుల నుండి వచ్చే లాభంలో 50 శాతాన్ని సంబంధిత కార్మికుల కోసం ముఖ్యంగా రైతులు గిరిజన వర్గాల సంక్షేమ కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామినాథన్ సిఫారసు ప్రకారం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని విత్తనాలు ఎరువులు, విద్యుత్ పై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలని పంటల బీమాను ప్రవేశపెట్టాలి రుణ బాధ్యతను రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు విద్యుత్ సవరణ చట్టం 2022 రద్దు చేయాలని విద్యుత్తు రంగంలో ప్రైవేటీకరణ విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని సంవత్సరానికి ₹200 రోజులు ఉపాధి హామీ ఇవ్వాలని రోజుకో 600 వేతనాలు ఇవ్వాలని అన్నారు అందరికీ ఉచిత విద్యా వైద్యం అందించాలి ఆరోగ్య సంరక్షణకు తాగునీరు పారిశుధ్య గృహ నిర్మాణం అంశాలపై ప్రభుత్వం హామీలు ఇవ్వాలి 2020 నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి అడవి హక్కుల చట్టం ఎఫ్ ఆర్ ఏ కఠినంగా అమలు చేయాలి జీవ వైవిధ్య చట్టం 2023 అటవీ వినియోగ చట్టాన్ని చేసిన సవరణలు ఉపసంహరించుకోవాలి అడవి భూముల్ని పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత్వానికి అధికారాలను కట్టబెట్టే సవరణ అన్నిటిని తొలగించాలి తద్వారా అటవీ భూమిని రక్షించుకోవాలి భవన నిర్మాణ కార్మికులకు స్కీం వర్కర్లకు ఈఎస్ఐ పరిధిలోకి తీసుకురావాలి ఇస్లాం పోర్టల్ నమోదు చేసుకొని కార్మికులందరికీ సంక్షేమ నిధి ఉపయోగించి ఆరోగ్య భీమా పురుడు ప్రయోజనాలు సహాయ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అలానే ఈ సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలియజేస్తూ వివిధ రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజయ్య,ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బండారు ఐలయ్య, ఏఐయుకేఎస్ జిల్లా నాయకులు జగ్గన్న లు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ ప్రభుత్వ రంగ కార్మికులుగా గుర్తించాలని మోడీ కార్పొరేట్ శక్తులకు దాసోహం చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే ఈ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ బయ్యారం ఏరియా కార్యదర్శి పూజల లచ్చయ్య,రైతు సంఘం నాయకులు నంబూరి మధు,సిఐటియు నాయకులు మోహన్, పి వై ఎల్ నాయకులు తుడుం వీరభద్రం, రైతు కూలీ సంఘం నాయకులు రామగిరి బిక్షం,తోకల వెంకన్న,భక్తుల ధనుంజయ,గుర్రం పూర్ణ,ఎస్.కె లతీఫ్,అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు,హమాలీ కార్మికులు, ట్రాక్టర్ వర్కర్స్,ఆటో వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి..

**- సీ.ఐ.టీ.యూ. మహాదేవపూర్ మండల కమిటీ...**

మహదేవపూర్ (భూపాలపల్లి) జూలై 09, (నిజం చెపుతాం) కార్మికులకు వ్యతిరేకంగా ఏర్పాటైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ.. బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె నిర్వహించారు. దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు సిఐటియు పిలుపునిచ్చింది. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని, జాతీయ, రాష్ట్ర, కార్మిక సంఘాల స్వతంత్ర ఫెడరేషన్లు ప్రజాసంఘాల పిలుపుమేరకు, మహదేవపూర్ మండలంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమ్మె చేసారు. ఈ సందర్భంగా మహదేవపూర్ మండల ప్రజాసంఘాల నాయకులు పోలం రాజేందర్ మరియు కుమ్మరి రాజు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాలని ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా సంపూర్ణ మద్దతును ప్రకటించిందని అన్నారు. సమ్మె రోజున గ్రామీణ బందుకు పిలుపునిచ్చిందన్నారు ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె మహదేవపూర్ మండల కేంద్రంలో విజయవంతంగా జరిగిందన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం




తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడు అమలు చేస్తుందన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను ముందుకు తెచ్చిందన్నారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్ ల అమలు 5 సంవత్సరాలు ఆలస్యమైన, ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మికుల హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తుందన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ఈ చట్టాల ద్వారా ముప్పు వాటిల్లుతున్నదన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడులను అమలులోకి తెస్తుందన్నారు. దీనికి సంబంధించి 12 గంటల పనినీ చట్టబద్ధం చేస్తున్నారని సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తున్నారు. కార్మిక సంఘాలు రిజిస్ట్రేషన్ ను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కూడా బరితెగిస్తుందనీ అన్నారు.పని స్థలాల వద్ద గేటు మీటింగ్లు కరపత్రాలు పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటిని తుంగలోకి తొక్కుతుందన్నారు. చట్టాలను అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం, కార్మిక శాఖలు పూర్తిగా ఫెసిలిటీస్ విభాగంగా మార్చడం, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా వెట్టిచాకిరి చేసే విధంగా లేబర్ కోడులను రూపొందించింది అని అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికుల సమ్మె హక్కు నిర్వీర్యం చేస్తూ సమ్మె చేయలేని కార్మికులకు తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అందుకే నాలుగు రెబల్ కోడ్ లను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్నం భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు మాత్రమే ఇస్తారు అవి కార్యరూపం దాల్చలేదు దాల్చవు

**- మీకు హెలికాప్టర్ లో తిరగడానికి ఉన్న ధ్యాస ప్రజా సంక్షేమ మీద పెట్టి ఉంటే బాగుండేది. భారస జిల్లా అధ్యక్షులు**
**- మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు కవిత మాలోత్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, జూలై 9, ( నిజం న్యూస్)కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల పైన నిప్పులు చెరిగిన మాజీ ఎంపీ జిల్లా పార్టీ అధ్యక్షులు మాలోత్ కవిత.మంత్రులను తీసుకొని వచ్చి పెద్ద సభలు పెట్టి దండలు వేసి సన్మానాలు చేయడం ఫోటోలు దిగి మీడియా కవరెజి చేయడం కాదు ,సోషల్ మీడియా పెట్టి హంగామా చేయడం కాదు, అభివృద్ధి అంటే.అభివృద్ధి అంటే బి ఆర్ ఎస్ పదేళ్ల కాలంలో మీ ముందు కనిపిస్తున్న జిల్లా కలెక్టర్ భవనాలు పరిపాలన సౌలభ్యం.మెడికల్ కాలేజ్ లు పేద వారి వైద్యానికి పెద్ద పీట వేయడం..ప్రభుత్వపాఠశాలలు ,కళాశాలలుపేద విద్యార్థులకు విద్య అందించడం...పెరిగిన ధాన్యం ఉత్పత్తులురైతులకు రైతు బంధు ,రైతు భీమా , ఎరువులు విత్తనాల కొరత లేకుండా చూడడం...వారికి గిట్టుబాటు ధర కల్పించడం.ప్రభుత్వ ప్రయివేటు రంగాల్లో ఉద్యోగ కల్పన తండాల్లో గ్రామాల్లో మెరుగైన జీవన విధానం వీటిని అభివృద్ధి అని అంటారు.గడిచిన కాలంలో ఎన్ని అభివృద్ధి పనులు చేపట్టారు ఎన్ని పనులను పూర్తి చేశారు ఒకసారి గుర్తు చేసుకోవాలి.చిత్తశుద్ధి ఉంటే మాకు ఓట్లు వేసిన ప్రజలకు ఏమి న్యాయం చేస్తున్నామని ఆలోచన చేయాలి.గ్రామ పంచాయతీ లో నిధులు లేక పరిపాలన అటకెక్కింది వర్ష కాలం గ్రామాల్లో గిరిజన ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు పైన ఇంతవరకు ఎటు వంటి రివ్యూలు లేవు.సాధారణంగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వర్షాకాలం ముందస్తుగా జిల్లా అధికారులు ఒక రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసుకుని ,వర్ష కాలంలో అంటూ వ్యాధులు ,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకునే వారు..అసలు ఈరోజు వరకు ఒక రివ్యూ చేసిన పాపాన పోలేదు.పెద్ద పెద్ద సభలు పెట్టి అంకెల గారాడితో ప్రజలను బురిడీ కొట్టించి మళ్ళీ స్థానిక సంస్థకు ఎన్నికల కొరకు మంత్రుల బృంద కొత్త నాటకాలకు తెరలేపారు ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజులలోనే అన్ని పథకాలు అమలు చేస్తానని చెప్పి. 420 హామీలు ఇచ్చి గద్దె ఎక్కిన కేవలం ఢిల్లీకి మూటలు మోసే పనిలో బిజీగా వుండి ప్రజా సంక్షేమాన్ని ప్రజా పాలనను గాలికి వదిలేసి ప్రశ్నిస్తే కేసులు నిరాధారమైన ఆరోపణలు చేస్తూ.కొన్ని ప్రత్రికలు మీడియా ఛానల్ ల ముసుగులో అబ్బాద్దలను ప్రచారం చేస్తూ పాలన సాగిస్తున్నారు.ఇది ప్రజా పాలన కాదు ప్రజా వ్యతిరేక పాలనఇందిరమ్మ రాజ్యం తెస్తాను అని నిజంగానే ఇందిరమ్మ ఎమర్జెన్సీ ని తలపించేలా పాలనసాగిస్తున్నారు.రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని రాహుల్ గాంధీ దేశం మొత్తం తిరుగుతుంటే ఇక్కడేమో రేవంత్ రెడ్డి రాజ్యాంగం ఏనుమల రాజ్యాంగం అమలు పరుస్తున్నారు.అంత మంది మంత్రులు అంత ప్రజా దానం వృధా చేసి పెద్ద పెద్ద భారీ బహిరంగ సభలు పెట్టి కాలయాపన చేస్తున్నారు.ప్రభుత్వం ఏర్పడి ఈనాటికి మహబూబాబాద్ జిల్లాలో ఎన్నో శంకుస్థాపన కార్యక్రమాలు జరిగాయి. కానీ ఒక్కటి కూడా పూర్తి అయిన దాఖలాలు లేవు కొన్ని అయితే కనీసం మొదలు సారి కదా వాటి ఊసే లేదు కేవలం శిలా పలకల మీద పేర్లు తప్ప జరిగిన అభివృద్ధి శూన్యం గిరిజనులు అత్యధికంగా ఉండే మహబూబాబాద్ జిల్లాలో వారిని అబద్ధపు హామీలతో మోసం చేసి అధికారంలో వచ్చి ఇన్ని రోజులు గడిచిన సంపూర్ణ రుమమాఫీ చేయలేదు.రైతు బంధు మూడు దఫలు ఎగ్గొట్టారు.రైతు బందుకు అనేక కొర్రీలు పెట్టారు.రైతు బంధు కేవలం ఎన్నికల సమయంలో వేస్తూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు.ఈరోజు మన జిల్లాలో దాదాపుగా 250 మంది రైతులు చనిపోతే రైతు బీమా ప్రీమియం ప్రభుత్వం చెల్లింపు చేయక వారికి కుటుంబాలకు రైతు భీమా అందకుండా పోయింది.బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎరువుల కొరత ఎక్కడ కనిపించకుండా ఎక్కడికక్కడ అధికారులతో సమీక్షాలు నిర్వహించి ఏర్పాటు చేసేవారు..మరి ఇప్పుడు పాత రోజులు గుర్తు వచ్చేలా క్యూ లో చెప్పులు పెట్టి గంటల తరబడి వేచి చూసే దౌర్భాగ్యం తీసుకొని వచ్చారు.మీరు ప్రజా పాలన పేరుతోప్రజలను మోసం చేస్తూ కాలం గడుపుతున్నారు.మహబూబాబాద్ గిరిజన సంక్షేమ పాఠశాలల్లో విద్యార్థులు సరైన ఆహారంలేక ,నాసిరకం ఆహారం అపరిశుభ్రత వల్ల అనేక విద్యార్థులు చిన్న చిన్న పిల్లలు ఫుడ్ పోయిజాన్ వల్ల ఆసుపత్రిల పాలైన దాఖలాలు మహబూబాబాద్ జిల్లాలో ఎనేకం వాటి మీద ఎటువంటి చర్యలు తీసుకున్నారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పేద గురిజన మరియు వెనుక బడిన విద్యార్థుల విద్య సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ఈరోజు వరకు గురుకులల్లో అనేక సమస్యలు బోధన సిబ్బంది కొరత ,సరైన ఆహారం అందించక సరైన వసతులు లేకపేద గిరిజన విద్యార్థులు చదువుకోవడం కొరకు వచ్చి ప్రాణాలతో ఉంటే చాలు అనే పరిస్థితి ఏర్పడింది.మీ 420 హామీలు నెరవేర్చే వరకు ప్రజల తరుపున పోరాడుతూనే ఉంటాం ప్రశ్నిస్తూనే ఉంటాం.మీరు చేసిన అన్యాయాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

11_2.qxd 7/9/2025 8:08 PM Page 1



# నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

మహబూబాబాద్, జూలై.09 టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్ ) నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ తెలిపారు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అడ్మిషన్ల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. చివరి తేది జూలై 29, 2025 వరకు ఉన్నట్లు పేర్కొన్నారు జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశం కోసం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల్ని ఆహ్వానింలస్తున్నారని, ఈ నోటిఫికేషన్‌ను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేయు విద్యార్థులు %ట్ట్రజూం://ఱుజశీఝఖఖ.న్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన సూచించారు అర్హతలువిద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక నివాసితులై ఉండాలి. 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి ఉమ్మడి వరంగల్ జిల్లాలో చదువుతూ ఉండాలి. 2014 మే 1 నుండి 2016 జూలై 31 మధ్య జన్మించినవారు మాత్రమే అర్హులు ప్రభుత్వ / ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3వ మరియు 4వ తరగతులు పూర్తిచేసి ఉండాలి. అన్ని పాఠశాలలకు సమాచారం అందించి విద్యార్థులు దరఖాస్తు చేయు విధముగా అవగాహన కల్పించాలని డీఈఓ కు సూచించారు పరీక్షా నిర్వహణ తేదీ: డిసెంబర్ 13, 2025విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉత్తమ విద్యా బోధన కలిగిన నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సమాచారం కొరకు 9110782213, 7993263431 హెల్ప్ లైన్ నంబర్ల కు కాల్ చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ బి.పూర్ణిమ, నవోదయ కళాశాల మాథ్స్ ఉపాధ్యాయులు సురేష్ కుమార్, లైబ్రేరియన్ లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా పై అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి మొహమ్మద్ అబ్దుల్ మలిక్




గూడూరు ప్రతినిధి జులై 09 నిజం చెబుతాం గూడూరు మండలం లో రైతులకు యూరియా పేరు చెప్పగానే ఎవరికైనా బస్తాల్లో ఉండే తెల్లటి గుళికలే గుర్తుకొస్తాయి. వర్షానికి తడిస్తే ఇది కరిగిపోవడంతో.. 45 కిలోల బరువుండే యూరియా బస్తాను ఎరువుల దుకాణం నుంచి పొలం వరకు తీసుకెళ్లడం వ్యయప్రయాసలతో కూడుకున్న వ్యవహారం. కానీ ఈ నానో యూరియాతో అలాంటి ఇబ్బందులు లేకుండా 45 కిలోల యూరియాను అర లీటర్ బాటిల్‌లో పట్టేలా చేశారు. 500 ఎంఎల్ నానో యూరియా బాటిల్‌లో 40 వేల పీపీఎంల నైట్రోజన్ ఉంటుంది. లిక్విడ్ యూరియాను నీటిలో కలిపి పిచికారీ చేస్తే సరిపోతుంది. ఈ యూరియాను పత్తి, మొక్కజొన్న తదితర 94 పంటల మీద పిచికారీ చేయొచ్చు.ఇది అన్ని పంటలకు ఉపయోగపడుతుంది.సురక్షితమైన మరియు పర్యావరణ అనుకూలమైన స్థిరమైన వ్యవసాయానికి ఉపయోగపడుతుంది .దిగుబడిని ప్రభావితం చేయకుండా యూరియా మరియు ఇతర నత్రజని కలిగిన యూరియాను ఆదా చేస్తుంది పర్యావరణ కాలుష్యం సమస్య నుండి విముక్తి, అంటే నేల, గాలి మరియు నీటి నాణ్యతను మెరుగుపరచడంతోపాటు దాని ఎరువుల వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుంది.పంట ఉత్పత్తి పెరుగుదల నాణ్యత కూడా పెరుగుతుంది ఎరువుల యొక్క రవాణా మరియు నిల్వ ఖర్చులు తగ్గుతాయి మరియు రవాణా సులభం అవుతుంది. పెరిగిన పంటకు లీటరు నీటికి 2 నుంచి 4 మి.లీ నానో యూరియా ద్రావణం కలిపి పిచికారీ చేయాలి. నానో యూరియాను తక్కువ నత్రజని అవసరమయ్యే పంటలలో లీటరు నీటికి 2 మి.లీ మరియు ఎక్కువ నత్రజని అవసరమయ్యే పంటలలో 4 మి.లీ వరకు వాడవచ్చు. నానో యూరియానుతృణధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు , పత్తి మొదలైన వాటిలో రెండుసార్లు వేయవచ్చు మరియు పప్పుధాన్యాలలో ఒకసారి మొలకెత్తిన 30 నుండి 35 రోజుల తర్వాత మొదటి పిచికారీ లేదా 1 వారానికి ముందు రెండవ పిచికారీ చేయాలి. పుష్పించే ఒక ఎకరం పొలానికి స్ప్రింక్లర్‌కు దాదాపు 150 లీటర్ల నీరు సరిపోతుంది.పిచికారీ సూచనలు మరియుజాగ్రత్తలు:ఉపయోగించే ముందు మందు బాటిల్ ను బాగా షేక్ చేయాలి ఉదయం లేదా సాయంత్రం పిచికారీ చేయాలి. బలమైన సూర్యకాంతి, బలమైన గాలి మరియు భారీ మంచులోఉపయోగించవద్దు. ఇంకా చదవండినానో యూరియాను పిచికారీ చేసిన 12 గంటల్లోపు వర్షం పడితే మళ్లీ పిచికారీ చేయాలి.జీవ ఉత్ప్రేరకాలు 100% కరిగే ఎరువులు మరియు వ్యవసాయ రసాయనాలతో కలిపి ఉపయోగించవచ్చు.ఉత్తమ ఫలితాల కోసం, నానో యూరియాను దాని తయారీ తేదీ నుండి 2 సంవత్సరాలలోపు ఉపయోగించాలి.నానో యూరియా విషపూరితం కాదు, అయితే, భద్రత కోసం పంటపై పిచికారీ చేసేటప్పుడు ఫేస్ మాస్క్ మరియు గ్లౌజులు వాడాలని సూచించారు.

# సమ్మెలో పాల్గొన్న, అంతర్గామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు..



రామగుండం జూలై 9,( నిజం న్యూస్) దేశవ్యాప్త సమ్మె లో భాగంగా..బుధవారం రోజున,అంతర్గం మండల కేంద్రం నుంచి ర్యాలీ నిర్వహించి,వినతి పత్రాన్ని స్థానిక డిప్యూటి తహసీల్దార్ గారికి గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు ఇవ్వడం జరిగింది.దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా,అంతర్గం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ ఉద్యోగులు మరియు కార్మికులు సమ్మెచేయడం జరిగింది.మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్డ్ లు వెంటనే రద్దు చేయాలని,తెలంగాణ ప్రభుత్వం10.గంటల పనిచేయాలని,282 జీ.ఓ తీసుకురావడం జరిగింది అని,అలాంటి జీఓ వల్ల కార్మికులపై తీవ్ర పని బారం మోపడం కాకుండా..పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని,పంచాయతీ కార్మికులను వెట్టిచాకిరి చేయిస్తున్నారు. పంచాయతీ కార్మికులకు 21,000.రూ.ఇవ్వాలని వాటిని కూడా ప్రభుత్వం చెప్పినట్టు గ్రీన్ ఫౌండ్ ద్వారా,వేతనాలు చెల్లించాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో..సి.ఐ.టీ.యు మండల కన్వీనర్ ఆడారి నర్సింగరావు, దొంతుల పోచం.గ్రామపంచాతీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ అధక్షులు తుడురి శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి మాలెం సురేష్,పెంద్రు మల్లారెడ్డి,రాపోలు విధ్యకర్ రావు, కొండ.పితంబర్.పశుల భీమయ్య అలకుంట రాజేష్,శ్యామ్,శంకర్, భాగ్య మరియు అన్ని గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# గుడుంబా గుప్పు.. పల్లెకు ముప్పు జీవితాలను చిత్తుచేసే మత్తు నుండి బయటపడండి

**- ఎస్సై ఇ. వెంకటేష్**



ములుగు జిల్లా ప్రతినిది జూలై 9 (నిజం చెపుతాం)ములుగు జిల్లా కన్నాయిగూడెం పోలీసు శాఖ గుడుంబా నిర్మూలనపై ప్రత్యేకదృష్టి సారించింది. జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు కన్నాయిగూడెం ఎస్సై ఇ. వెంకటేష్ నేతృత్వంలో గుడుంబా నిర్మూలన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై ఇ. వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత నాటుసారా తయారు చేయడం చట్ట వ్యతిరేకమని, గుడుంబా తాగడం ఆరోగ్యానికి ముప్పుగా మారుతుందన్నారు. గుడుంబా తయారీలో యూరియా, మురికి నీరు, పటికబెల్లం వంటి హానికర పదార్థాలు వాడటం వలన తాగేవారి ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందన్నారు. కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ నిబంధనలను విస్మరించి, డబ్బు కోసం నిషేధిత గుడుంబా తయారీలో పాల్గొంటున్నారన్నారు. వీరు ఇండ్ల వద్ద, పంట పొలాల్లో, అటవీ ప్రాంతాల్లో రహస్యంగా నాటుసారా తయారీ కొనసాగిస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే వారి వివరాలను సేకరిస్తున్నామని, త్వరలోనే చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. పాలకులు, పోలీసు శాఖ, గ్రామ స్థాయిలోని నాయకత్వం గుడుంబా నిర్మూలనకు సమష్టిగా పనిచేయాలని కోరారు. గ్రామస్తులు కూడా బాధ్యతగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని సూచించారు.

# నర్సంపేటలో ప్రైవేట్ పాఠశాలల ల దౌర్జన్యాలపై బి ఆర్ ఎస్ వి నాయకుల ఆగ్రహం

**- అధిక ఫీజులు తగ్గించి, పాఠశాలలో పుస్తకాల విక్రయాలను నియంత్రించాలి అని ఎం ఈ వో కు వినతి**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 9(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజుల దుశ్శాసనాన్ని నియంత్రించాలని, పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అమ్మకం అనే తప్పు ప్రవణతను అరికట్టాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట నియోజకవర్గం బి ఆర్ ఎస్ వి కన్వీనర్ సదరం వినయ్, పట్టణ బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు దేవోజు హేమంత్ ఎం ఈ వో గారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సదరం వినయ్ మాట్లాడుతూ నర్సంపేటలో పుట్టగొడుగుల్లా ఎదిగిన ప్రైవేట్ స్కూల్స్ సామాన్య కుటుంబాలపై భారం మోపుతున్నాయి. ఫీజుల పేరుతో పేద విద్యార్థుల నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తూ, వారికి తగిన వసతులు లేకుండా విద్యను వ్యాపారంగా మార్చి మోసం చేస్తున్న పరిస్థితి నెలకొంది. సరైన ఫ్యాకల్టీ, ఆటదళాలు, ఫైర్ సేఫ్టీ, బస్సుల ఫిట్‌నెస్ వంటి ప్రాథమిక సౌకర్యాలు లేకుండానే విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారు.అలాగే, పాఠశాలలోనే పుస్తకాలు, యూనిఫామ్స్ కొనాలని పైసల్ వసూలు చేసే విధానాన్ని నిరసిస్తూ తక్షణమే చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నాయకులు కొలిపాక రవితేజ, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ ఏబీవీపీ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు





**- ములుగులో ర్యాలీ, జెండా ఆవిష్కరణ**

ములుగు ప్రతినిధి, జూలై, 9(నిజం చెపుతాం) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు శాఖ ఆధ్వర్యంలో 77వ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద జాతీయ రహదారిపై విద్యార్థులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి దేశభక్తి నినాదాలతో చుట్టూ మారుమోగించారు. వరంగల్ విభాగ్ సంఘటన మంత్రి గుండు పృథ్వి చేతుల మీదుగా ఏబీవీపీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభలో పూర్వ ఏబీవీపీ నేతలు గంద్రకోట కుమార్, సంఘటన మంత్రి పృథ్వి మాట్లాడారు. విద్యార్థుల హక్కుల కోసం పనిచేస్తున్న ఏకైక జాతీయవాద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని కొనియాడారు. 1949 జూలై 9న ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన ఈ సంఘం నేడు దేశవ్యాప్తంగా 56 లక్షల సభ్యులను కలిగి ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి ఉద్యమంగా ఎదిగిందని తెలిపారు. విద్యా రంగ సమస్యలపై దేశవ్యాప్తంగా పోరాటాలు చేస్తున్న ఏబీవీపీ, తెలంగాణ ఉద్యమంలో కూడా "నా రక్తం – నా తెలంగాణ" నినాదంతో 20వేల యూనిట్ల రక్తదానం చేసి ఉద్యమానికి ఊపిరి నింపిందని గుర్తు చేశారు. దేశ చరిత్రలో స్వామి వివేకానంద, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ జాతీయ భావాలను విద్యార్థుల్లో నాటేందుకు ఈ సంస్థ అహర్నిశలు కృషి చేస్తోందని వారు తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు విద్యార్థి సమస్యల పరిష్కారంలో ముందు వరుసలో నిలిచే ఏబీవీపీ, ప్రతి విద్యార్థి బాధను తనదిగా భావిస్తూ ఉద్యమాలు చేస్తోందని పేర్కొన్నారు. చివరిగా విద్యార్థినీ–విద్యార్థులకు 77వ జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ, ప్రస్తుత ఏబీవీపీ కార్యకర్తలు, విద్యార్థులు, స్థానిక పాఠశాలలు, కళాశాలల నుంచి పెద్ద సంఖ్యలో యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మా నాయకుడినీ వ్యక్తిగతంగా దూషిస్తే ఖబర్దార్...

**- బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించిన భూక్యా ప్రవీణ్ నాయక్....**




బయ్యారం:,జులై. 09.(నిజం చెపుతాం)పాలనాపరంగా ప్రతిపక్ష పార్టీ అధికార పార్టీని విమర్శించడంలో తప్పు లేదని వ్యక్తిగత దూషణలతో నిత్యం వాట్సాప్ లలో చెక్కర్లు కొడుతూ మా నాయకుడి మనోభావాలను దెబ్బతీస్తే ఖబర్దార్ అంటూ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ నాయక్,రాము నాయక్,సుధాకర్ నాయక్,రవి నాయక్ హెచ్చరించారు.బుధవారం కోదండరామ ఫంక్షన్ హాలులో కాంగ్రెస్ ముఖ్య నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్నన్ని రోజులు సీతారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం చెరువుకు నీరు తీసుకువచ్చేందుకు ఏమి చేశారని నీ డిపిఆర్ ఎక్కడ పెట్టావని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ను ప్రశ్నించారు.సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి బయ్యారం మండల అభివృద్ధికి సుమారుగా 30 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి అభివృద్ధిలో నడిపిస్తున్నారని తెలిపారు.దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి నీటిని తీసుకువచ్చేందుకు స్థానిక ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ముఖ్యమంత్రిని ఇతర ముఖ్య శాకల మంత్రులను కలుస్తూ వినతి పత్రాలు ఇస్తున్నామని,రాబోయే రోజుల్లో బయ్యారం చెరువుకు దుమ్ముగూడెం ప్రాజెక్టు ద్వారా నీటిని తరలించేందుకు కృషి చేస్తున్నామని, రైతులకు రెండు పంటలు నీరు అందించడమే కాంగ్రెస్ ప్రజా పాలన లక్ష్యం అని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు పేలితే ఇకనుండి సహించేది లేదని మీరు పద్ధతి మార్చుకొని మెలగాలని లేనియెడల తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బోడ రమేష్, ఉపేందర్,ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ర్యాలీ నిర్వహించిన సిఐటియు కార్మిక సంఘాలు







గూడూరు ప్రతినిధి జులై 09 నిజం చెబుతాం గూడూరు మండలంలోని అన్నీ కార్మిక సంఘాల ను సిఐటియు పిలుపు మేరకు అన్నీ కార్మికసంఘాలు కలిసి కేంద్రం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ తీయడం జరిగింది ఈ ర్యాలీ ఎంపీడీవో ఆఫీస్ నుండి డాక్టర్ అంబెద్కర్ విగ్రహం వరకు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం అనంతరంగ్రామపంచాయితీ సిఐటియు వర్కర్స్ యూనియన్ సంఘం తరపున నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు గా బత్తుల వెంకటయ్య ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యాక్షులుగా పెదరబోయిన ముత్తయ్య గారిని మరియు ప్రధాన కార్యదర్శి గా ఎండి మొయినుద్దీన్ సహాయ కార్యదర్శిలుగా ఈ క్రింది పేర్లను ఎన్నుకోవడం జరిగింది దార రాజశేఖర్ మద్రిమిట్ట మరియు గౌని రాజు సీతానగరం మరియు పాషామ్ విక్రమ్ అప్పరాజపల్లి మరియు బానోత్ లాలూ ని ఎన్నుకోవడం జరిగింది ఒకటవ మీటింగ్ తరువాత కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గూడూరు మండలం అధ్యక్షులు బత్తుల వెంకటయ్య పెదరబోయిన ముత్తయ్యజిల్లా అధ్యక్షులు ఎండి మొయినుద్దీన్గౌరవ అధ్యక్షులు ఏలిశాల సత్యనారాయణ

# కల్లుగీత కార్మికుడు మృతి



నకిరేకల్ జులై 9 ( నిజం చెపుతాం ) కేతేపల్లి మండలం చీకటిగూడం గ్రామముకు చెందిన అల్దాస్ జానయ్య %ం/శీ% రామనర్సయ్య( లేట్) %ఖుస్త్రవ%.40 అను కల్లుగీత కార్మికుడు బుధవారం సుమారు సాయంత్రం5.30 నిమిషాలకు తాటిచెట్టు మీద కళ్ళుగీస్తున్న సమయంలో కాళ్లకు ఉన్న గుది ఊడటం తో పైనుంచి జారి అపస్మారక స్థితిలోకి వెళ్ళి కిందికి వచే సమయంలో చనిపోవడం జరిగింది అతనికి ఇద్దరు కుమారులు అతనిని నకరేకల్ ఏరియా హాస్పిటల్ కు తరలించడం జరిగింది అతని భార్య ఆల్దాస్ లింగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కేతేపల్లి పిఎస్ ఎస్ఐ మహేష్ తెలిపారు

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం4 లేబర్ కోడ్స్ రద్దు కోసం కదం తొక్కిన కార్మిక వర్గం...

జడ్చర్ల జూలై 9 (నిజం చెపుతాం)-కార్మికులకు నష్టం కల్గించే 4 లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి. పి జయలక్ష్మి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు..కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను యధా విధంగా కొనసాగించాలని కేంద్ర కార్మిక సంఘాలు,వ్యవసాయ ఫెడరేషన్ల పిలుపుమేరకు జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో.. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను.. జయప్రదం చేయడం జరిగింది. ఈ యొక్క సార్వత్రిక సమ్మె కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి జయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న చట్టాలను బడా కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు, యజమానులకు అనుకూలంగా చట్టాలను మార్చివేసి కార్మిక హక్కులను కాలరాసే విధంగా చట్టాలను కోడ్లుగా మార్చి వేశారని ఆమె కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. అదేవిధంగా ఉత్పత్తి వర్గాలుగా ఉన్నటువంటి కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలను బానిసలుగా మార్చే ప్రయత్నం చేశారని, అదేవిధంగా రైతులకు వ్యతిరేకంగా చట్టాలను తీసుకువచ్చే ప్రయత్నంలో రైతులు13 నెలల పాటు జరిగిన పోరాటంలో చట్టాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చిందని, అదేవిధంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న తమ



హక్కులను తిరిగి పోరాటాల ద్వారానే పరిష్కరించుకోవాలని ఆమె కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ .. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఏఐఏ డబ్ల్యూ యు.. జిల్లా అధ్యక్షులు పోలే జగన్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బ్యాగీ కృష్ణయ్య లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లేబర్ కోట్లకు వ్యతిరేకంగా కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ఫెడరేషన్లు స్వచ్ఛంద సంస్థలు అసంఘటిత రంగ కార్మికులు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే దాంట్లో ఐక్య పోరాటాలతోనే అది సాధ్యమవుతుందని కార్మిక వర్గం హక్కుల కోసం, లేబర్ కొడ్ల రద్దు కోసం దశల వారి పోరాటాలు కొనసాగించేందుకు కార్మిక వర్గం ముందు బాటన నిలవాలని వారు. ఈ యొక్క కార్యక్రమం చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్ నుండి నేతాజీ చౌరస్తా మీదుగా సిగ్నల్ గడ్డ నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు 1000 మంది కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలతో భారీ ర్యాలీ నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా లేబర్ కోడ్లు రద్దు చేయాలని నినాదాలతో ర్యాలీ సాగించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో... సభ... నిర్వహించడం జరిగింది. ఈ యొక్క.. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె.. కార్యక్రమంలో సిఐటియు ఏఐటియుసి, మున్సిపల్ జిల్లా నాయకులు తెలుగు సత్తయ్య, బ్యాగ్ కృష్ణయ్య, ఆకుల వెంకటేష్ సభాదక్షత వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు శంకర్ ఏఐఏ డబ్ల్యూ యుమండల నాయకులు ఈర్లపల్లి యాదయ్య డివైఎఫ్ఐ నాయకులు మధు సమ్మెకు మద్దతుగా పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ, వివో ఏ గ్రామపంచాయతీ, మున్సిపల్, మధ్యాహ్న భోజనం, గ్లాస్ ఫిట్టింగ్ అసోసియేషన్, కంపెనీ కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు ప్రభావతి, సావిత్రి, రమేష్, వాసియాబేగం, సుశీల, చంద్రకళ, స్వర్ణలత, రామచంద్రమ్మ సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపూర్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు..



వెల్దండ (నిజం చెపుతాం) జూలై 9: వెల్దండ మండలం పెద్దాపూర్ లో బ ు ద ౖ ఎ ా ం ం గ్రామపంచాయతీ ఆవరణ లో గ్రామ సమైక్య వి ఏ ఓ లు జంగమ్మ, పద్మ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళా సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలికి 10 లక్షల వరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు. ప్రభుత్వం మహిళ సాధికారత సాధించే దిశగా మహిళలకు వడ్డీ లేని రుణాలు, నాటు కోళ్ల పెంపకాలు, పాల ఉత్పత్తి సంఘాలు, ధాన్యం కొనుగోలు, ఇంద్ర క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, బస్సులు, పాఠశాల విద్యార్థులకు దుస్తులు కుట్టడం వంటి అనేక ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుంది. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణ బాధ్యత మొత్తం మహిళలకి కేటాయించబడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు కే యాదమ్మ, జంగమ్మ, విజయ సభ్యురాలు ధనమ్మ, రాజేశ్వరి, ప్రేమలత, రాములమ్మ, సావిత్రమ్మ, మానెమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు,పురుగు మందుల షాపుల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు

**-వ్యవసాయ అధికారి రాంజీ.**

బయ్యారం:జులై. 09.(నిజం చెపుతాం)మండలంలోని రామచంద్రపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాంజీ, తాహశీల్దార్ నాగరాజు,ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం పలు ఎరువులు పురుగుమందుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రామచంద్రాపురం గ్రామంలో సన ఫర్టిలైజర్స్,శ్రీరామ ఫర్టిలైజర్,విత్తన షాపులకు సంబంధించిన విత్తన ఎరువుల గోదాములను పరిశీలించారు.షాపులలోని బిల్లులు,స్టాక్ రిజిస్టర్,ఈపాస్ మెషిన్,స్టాక్ బోర్డులను తనిఖీ చేశారు.ప్రతి రోజు స్టాక్ రిజిస్టర్,ఈపాస్ మెషిన్ అప్డేట్ చెయ్యాలని రైతులకు తప్పనిసరిగా బిల్స్ ఇవ్వాలని ఆదేశించారు.ఎరువులు,విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే



కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తనిఖీలో



రామచంద్రపురం ఏఈఓ అఖిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవం..



వెల్దండ (నిజం చెపుతాం) జూలై 9: వెల్దండ మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ , వెల్దండ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిల భారత విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా ని ర్వ హి ం చా రు . కార్యక్రమంలో భాగంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పూర్వ నాయకుడు నెంట తంబాలు ఏబీవీపీ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎబివిపి ఆవిర్భావ దినోత్సవాన్ని జాతీయ విద్యార్థి దినోత్సవం కూడా అని అంటారు. ఎబివిపి 1949 జులై 9 న ప్రారంభమై 77 సంవత్సరాలు గడిచింది. అప్పటి నుండి ఇప్పటి వరకు విద్యార్థి సమస్యల కోసం పోరాడుతుంది. ఇలాగే విద్యార్థుల సమస్యల కోసం పోరాటాలు చేస్తూ విద్యార్థులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు శ్రీకాంత్, హరీష్, శివ, చరణ్, నాగరాజు, శివ పాల్గొన్నారు.

# కార్మిక,వ్యతిరేక లేబర్ కొడ్స్ ని రద్దు చేయాలి..

ఏదుల మండలం రిపోర్టర్ జూలై 09 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా ఏదుల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి గడ్డికోపుల మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జులై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె దేశ మొత్తంగా జరుగుతుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. 8 గంటల పని దినాన్ని కార్మికులు పోరాటం నిర్వహించి తెచ్చుకుంటే, నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 గంటలు పని చేయాలని నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్మిక లోకాన్ని కి తీవ్ర అన్యాయం చేసినట్లేనని విమర్శించారు. కార్మికులకి కనీస అవసరాలని కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాయని, అంగన్వాడి, ఆశ, మున్సిపల్, గ్రామపంచాయతీ, ఆర్ పి లు, ఉద్యోగ భద్రత కల్పించాలని స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు గడిచిన నేటికీ పీఎఫ్ ఈఎస్ఐ



సౌకర్యం లేకపోవడం కనీస వేతనాలు అమలు కాకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని వారి యొక్క అభివృద్ధికి నిదర్శనం అని అన్నారు. అసంఘటితరంగా కార్మికులకు నేటికీ ఫుట్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఒకటే ఫుట్ బోర్డు ఉందని హమాలీ, ఆటో డ్రైవర్, నేటికి ఫుట్ బోర్డుహాహాఏర్పాటు చేయకపోవడం సరైనది కాదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం జి వో నెంబర్ 282 తీసుకొచ్చి కార్మికులను 10 గంటలు పనిచేయాలని జారీ చేయడం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని విమర్శించారు.వ్యవసాయ కార్మిక కూలీలకి కేరళ రాష్ట్రంలో రోజువారి కూలీ 800 రూపాయలు ఇస్తున్న దేశంలో ఎక్కడ కూడా ఏ రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు అమలు చేయడంలో విఫలమైనాయి. వ్యవసాయ కూలీలకి కనీస వేతనాలు అమలు చేయాలని ఉపాధి కూలీలకి 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జులాయి 9న దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసిన కార్మికులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు రాజు రైతు సంఘం మండల నాయకులు రమేష్ అదేవిధంగా భగవంతు.అవాజ్ సంగం మండల చాంద్ పాషా నాయకులు డివైఎఫ్ఐ మండల నాయకులు ఈశ్వర్ అదేవిధంగా కురుమయ్య.మాట్లాడి సమ్మె కు మద్దతుగా తెలిపారు.

# చారిత్రాత్మకమైన కృష్ణ దేవరాయ భవనాని కాపాడుకోవాలి



**- మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 09 (నిజం చెపుతాం)బుధవారం పట్టణంలోని కృష్ణ దేవరావు భవనం) కె.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. చారిత్రాత్మక కట్టడాన్ని పరిశీలించిన కలెక్టర్ చాలా అద్భుతంగా ఉందని, నిర్మాణంలో వాడిన కట్టెలు, టైల్స్, రాజ భవన నిర్మాణాన్ని చూసి శ్చర్యచకితులయ్యారు.ఇంత మంచి చారిత్రాత్మక కట్టడాన్ని భవిష్యతు తరాల కొరకు కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవనం మొత్తం శుభ్రం చేయకుండా నిర్వహణ గాలికి వదిలేయడం సరికాదని, మొత్తం భవనం శుభ్రం చేయించాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.రాజావారి భవనం ప్రాశస్త్యంతో పాటు పాలిటెక్నిక్ కళాశాల లైబ్రరీ, తరగతి గదులు, మెట్ల బావిని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు,ఆర్డీఓ సుబ్రమణ్యం, భవన ట్రస్ట్ మేనేజర్, గంధం నాగరాజు కలెక్టర్ ను చూపించి వివరించారు. 1885లో నిర్మించిన ఈ భవనాన్ని రాజా రామేశ్వర రావు 1959లో అప్పటి భారత ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు ఇచ్చి ప్రారంభోత్సవం చేశారని కలెక్టర్ కు వివరించారు.

# నిజాయితీగా విధులు నిర్వహించాలి...

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**
**- జిల్లా ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఎస్సైలు**
**- నూతనంగా బాధ్యతలు చేపట్టిన శిక్షణ ఎస్సైలను అభినందించిన ఎస్పీ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 09 (నిజం చెపుతాం)బుధవారం రోజు వనపర్తి జిల్లా వరిధిలోని శిక్షణ ఎస్సైలుగా శిక్షణ పొంది మొదటి సారి పోలీస్టేషన్ ఎస్సైలుగా బాధ్యతలు తీసుకున్న ఆరుగురు ఎస్సైలు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐ.పి.యస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పువ్వుల మొక్క అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం మొదటిసారి పోలీ స్టేషన్ కు వెళ్లి ఎస్సైలుగా పదవి బాధ్యతలు చేపట్టినందున ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని, ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. మొదటి పోస్టింగ్ జీవితంలో ఎవ్వరు కూడా ఎప్పుడూ దీనిని మరువలేరు, ఎక్కడికి వెళ్లినా మొదటి పోస్టింగ్ లో నిర్వహించిన విధులు జీవితాంతం గుర్తుంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ అంకిత భావం నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే



వెంటనే సంఘటన స్థలానికి వెళ్లాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని తెలిపారు. శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని



సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శిక్షణ ఎస్సైలు,కె, హిమబిందు -ఆత్మకూరు పోలీస్టేషన్ దివ్యారెడ్డి - పెబ్బేర్ పోలీస్టేషన్, జె. నరేష్ - ఖిలా ఘనపూర్ పోలీస్టేషన్, ఎన్, వేణుగోపాల్- వనపర్తి రూరల్ పోలీస్టేషన్,డి. శశిధర్- వనపర్తి టౌన్ పోలీస్టేషన్,కె, భాస్కర్- కొత్తకోట పోలీస్టేషన్ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డీసీఆర్బి డిఎస్పి, మామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## నాలక్ష్యం ఆరోగ్యవంతమైన బలభద్రపురం:అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.

**- బసవతారకం హాస్పిటల్ బలభద్రపుర%శీ% ప్రజలకు అభయహస్తం**

నిజం చెపుతాం న్యూస్:బిక్కవోలుజులై:09తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంలోని క్యాన్సర్ మహమ్మరి ఓనికిస్తుందని,కానీకొందరు అధికారులు తప్పుడు రిపోర్ట్ ఇచ్చారని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ముందుకు వచ్చి ఈ అంశాన్ని అసెంబ్లీలో చర్చించామన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి వైద్య పరీక్షలకు ఆదేశించిందన్నారు. రాజమండ్రి నుంచి వైద్య బృందం పరీక్షలకు రాగా 300 మంది మాత్రమే వైద్య పరీక్షలు చేయించుకున్నారని వారు ఎలాంటి లోతైన విచారణ జరుపకుండానే క్యాన్సర్ లేదని చెప్పడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారని,దీంతో కాకినాడ రంగరాయ వైద్య కళాశాల నుంచి మరో టీం వచ్చింది. 1200 మంది పైగా పరీక్షలు చేస్తే 67 మందికి క్యాన్సర్ లక్షణాలున్నట్లు తేలిందని, దీంతో నేషనల్ యావరేజ్ కంటే ఎక్కువగా క్యాన్సర్ ఉన్నట్లు ఎమ్మెల్యే ముందుగానే గుర్తించి ప్రభుత్వాన్ని మరింత అప్రమత్తం చేశారని . అలాగే బసవతారకం ఇండో క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ చైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ,డైరక్టర్ బ్రాహ్మణిల తో తాను చర్చించగా వారు ఇక్కడి ప్రజలకు భరోసా కల్పించేందుకు అంగీకరించారని ఎమ్మెల్యే వెల్లడించారు. బసవతారకం క్యాన్సర్ ఇనిస్ట్యూట్ సీఈవో కృష్ణయ్య పూర్తి బాధ్యతలు తీసుకున్నారని ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు .క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ నుంచి వచ్చిన ప్రతినిధి బృందం ఎమ్మెల్యేతో సమావేశమైంది. వారితో కలిపి ఆయన మీడియాతో మాట్లాడారు. అసలు బలబద్రపురంలో ఏం జరుగుతోంది?, క్యాన్సర్ కారణాలు ఏమిటి ? పరిశీలించేందుకు,ఓ పక్క ఇక్కడ ఉన్న పరిశ్రమల నుంచి శాంపిల్స్ తీసి కాలుష్య నియంత్ర మండలి ద్వారా పరీక్షలు చేస్తున్నారని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిసిందే. అలాగే బసవతారకం ఇండో క్యాన్సర్ ఇన్సిట్యూట్ ప్రతినిధులతోను ఆగష్టు, సెప్టెంబర్ లలో పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. వారితో కలిపి ఎమ్మెల్యే భవిష్యత్తు కార్యాచరణను వివరించారు.మూడు రకాలుగా బలభద్రపురంలో పరీక్షలు చేస్తామన్నారు.ఈ సమావేశంలో ఎన్టీఆర్ బసవతారకం డియం.ఎచ్ ఓ ఇండో క్యాన్సర్ ఇన్సిట్యూట్ బృంద సభ్యులు,మెడికల్ ఆఫీసర్స్, బలభద్రపురం గ్రామ ఎన్డీయే నాయకులు, మాజీ ఎంపీటీసీ నల్లమిల్లి సుబ్బారెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి(దత్తుడు సుబ్బారెడ్డి)బుంగ రామారావు(ప్రెసిడెంట్) చిన్నం వీరరాఘవరెడ్డి(ఎంపీటీసీ-3),మండ సూర్యనారాయణ రెడ్డి, సప్ప శ్రీనివాస్,సత్తి వెంకటరెడ్డి(కత్తురు రెడ్డి)సలుమురి అయ్యప్ప,మధు,నవీన్,నెదురి చిన్న, కొర్నాల సూరిబాబు, ప్రసదుల నాగు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి



మాడ్గుల జులై 09(నిజం చెపుతాం):మండల కేంద్రమైన మాడ్గుల లో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనందున వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నందున వారి పర్యటనను రాజకీయాలకతీతంగా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిసిసి కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ సూదిని రామిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డిలు కోరారు. బుధవారం మాడ్గులలో పిసిసి కార్యవర్గ సభ్యులు సూదిని రామిరెడ్డి నివాసంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి వారు విలేకరులతో మాట్లాడుతూ మాడ్గుల ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని పెంచి 12 కోట్ల రూపాయలతో30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి, కోనాపూర్ నుంచి మాడ్గుల వరకు 45 కోట్ల రూపాయలతో డబల్ బిటి రోడ్డు,మాడ్గుల నుంచి అందుగుల క్రాస్ రోడ్ వరకు 30 కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు,మాడ్గులలో అధునాతన గ్రంథాలయం నిర్మించేందుకు రెండు కోట్ల రూపాయలు,జూనియర్ కళాశాల స్థాయిని పెంచి డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అభ్యుదయ ఫౌండేషన్ద చైర్మన్ మాడ్గుల గ్రామవాసి సూదిని పద్మారెడ్డిల చొరవతో నిధులు మంజూరయ్యాయని చెప్పారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులతో పాటు ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,సూదిని పద్మా రెడ్డి,సూదిని మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొంటున్నారని వారు తెలిపారు.ఈ సమావేశంలో గౌరవరం ప్రభాకర్ రెడ్డి,మాడ్గుల విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు ఉడతల యాదయ్య గౌడ్,జెల్ల రమేష్ గౌడ్,మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య,తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నేపాక (మిద్దె)రాములు,తాజా మాజీ ఎంపీటీసీ కొత్త పాండు గౌడు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు,సుద్దపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నరసింహ సింగిల్ విండో డైరెక్టర్లు కొప్పుల జగన్ గౌడ్, బొజ్జ జగ్ పాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి,సూదిని శరత్ రెడ్డి,మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్,బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య,వెంకటయ్య గౌడ్,కిషన్ నాయక్, నరేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను ప్రతి మానవుడు విరివిగా పెంచాలి

**- వన మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్**
**- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 09 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని ఇకో పార్కులో చెట్లు నాటే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇంచార్జి విజయేంద్ర బోయి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, డి.ఎఫ్.ఓ సత్యనారాయణతో కలిసి శాసన సభ్యులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏది ఉన్నా లేకున్నా సమస్త మానవాళి జీవనానికి ప్రాణ వాయువు అవసరం ఉంటుందని అలాంటి ప్రాణ వాయువును ఇచ్చే చెట్లను విరివిగా నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.పర్యావరణం సమతుల్యంగా ఉండటానికి 33 శాతం అటవీ ప్రాంతం ఉండాలని, కానీ వనపర్తి జిల్లాలో 18-19 శాతం మాత్రమే ఉందని దీనిని 33 శాతానికి పెంచడానికి జిల్లాలోని ప్రజలందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.జిల్లాలోని ప్రతి విద్యార్థి, యువత తమ ఇళ్లలో, పొలాల్లో ఎక్కడ స్థలం ఉంటే అక్కడ చెట్లు నాటాలని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలని సూచించారు.ప్రజలు తమ ఇళ్ల వాకిలిలో మొత్తం బండలు, కాంక్రీట్ వేసుకోకుండా కొంత స్థలం మొక్కలు నాటేందుకు ఉంచుకోవాలని సూచించారు.ఇళ్లలో పెళ్లి అయిన, పుట్టిన రోజు జరుపుకున్న మరే ఇతర శుభ కార్యక్రమాలు జరుపున్న ఆరోజుకు గుర్తుగా మొక్కలు నాటడం మరచిపోవద్దని తెలియజేశారు.వన మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ (వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ ) విజయేంద్ర బోయి మాట్లాడుతూ రాష్ట్రంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణ సమతుల్యతను పాటించేందుకు వన మహెూత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఈ వన మహెూత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలని జిల్లా ప్రజలను సూచించారు.

వృక్షో రక్షిత - రక్షితః అనే నానుడి ప్రకారం చెట్లను మనం కాపాడితే మనలను చెట్లు కాపాడతాయని కలెక్టర్ అన్నారు. వనపర్తి జిల్లాలో ఈ సంవత్సరం 21 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ఆయా ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు, విద్యార్థులు అందరూ ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ మొక్కలు నాటాలని తెలియజేశారు. ప్రతి ఇంటి ముందు, పొలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాల, కళాశాల, ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు, విద్యార్థులు, అటవీ శాఖ సిబ్బంది అందరూ పాల్గొని తల ఒక మొక్కను నాటారు.

# మహిళల పేరుతోనే సంక్షేమ పథకాలు అమలు

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





మహబూబ్ నగర్ స్టాఫ్ రిపోర్టర్ జూలై 09 (నిజం చెపుతాం)మహిళల పేరుతోనే ఇందిరమ్మ రాజ్యం లో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం బుద్దారం గ్రామంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి ఓట్లు వేస్తే తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సారథ్యంలో అనేక సంక్షేమ పథకాలు మహిళల పేరుతోనే ప్రవేశపెట్టడం జరిగిందని, భవిష్యత్తు లో ఇచ్చే సంక్షేమ పథకాలకు కూడా మహిళ పేరుతోనే ప్రవేశపెట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్ లో ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం , గృహావసరాలకు ఉచిత విద్యుత్, 500/- రూపాయలకే సిలిండర్, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు బంధు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తో పాటుగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని ఆయన గుర్తు చేశారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ లక్ష్యమని ఆయన చెప్పారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి మహిళా సంఘాల సభ్యులకు పెట్రోల్ బంక్ లను ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్ లను కేటాయించామని ఆయన గుర్తు చేశారు. మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణ సెంటర్ ద్వారా ఇప్పటికే వెయ్యి మంది మహిళలకు వివిధ రకాల కోర్సులకు సంబంధించి ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగిందని, హన్వాడ మండల కేంద్రంలో కూడా ఒక శిక్షణ సెంటర్ ను త్వరలో ఏర్పాటు చేస్తానన్నారు. భగవంతుని కృపతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన అవకాశం తో మహబూబ్ నగర్ నియోజకవర్గం లో 3500 మంది అక్కాచెల్లెళ్ళకు ఇందిరమ్మ ఇండ్లు పట్టాలు అందించే భాగ్యం తనకు లభించిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. బుద్దారం గ్రామానికి చెందిన మహిళా సంఘం సభ్యురాలు ఉప్పగంటి బాలమణి మరణించడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇన్సురెన్స్ పథకం ద్వారా వచ్చిన 10 లక్షల రూపాయల చెక్కు ను బాలమణి భర్త కృష్ణయ్యకు ఎమ్మెల్యే అందజేశారు.అనంతరం రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క జన్మదినోత్సవం సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణయ్య, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నవనీత, టంకర కృష్ణయ్య యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్నయ్య, వెంకటయ్య, యాదిరెడ్డి, బొట్టు శ్రీను, రాజలింగం, పిడి శారద, తహసీల్దార్ కిష్ట్యానాయక్, ఎంపిడిఓ యశోద , మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ఉచిత న్యాయ సేవా కేంద్రం ఏర్పాటు...

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి.రజని**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 09 (నిజం చెపుతాం)బుధవారం వనపర్తి మండలంలోని కాసింనగర్ గ్రామంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గ్రామస్తులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రైతులు రసీదులను తీసుకోవాలని కల్తీ విత్తనాల వల్ల పంట సరిగ్గా పండనప్పుడు కన్స్యూమర్ కోర్టులో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో గ్రామ ఉచిత న్యాయ సేవా కేంద్రమును ఏర్పాటు చేశారు. న్యాయపరమైన సహాయం,సలహాల కోసం కమిటీలో ఉన్న ప్యానల్ లాయర్లు తిరుపతయ్య,ఎం.డి నిరంజన్ బాబా పారా లీగల్ వాలంటీర్లు బంకల రవీందర్, శివప్రసాద్ లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల చట్టం, బాల కార్మికుల చట్టం, తెలియజేశారు. అదేవిధంగా ఉచిత న్యాయ సలహాల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవలసినదిగా తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ మానసిక సమస్యలతో బాధపడుతున్న వారు అదేవిధంగా మత్తుకు బానిసలుగా మారిన వారు వనపర్తి జిల్లాలోని గవర్నమెంట్ హాస్పిటల్ లోని డిహబిటేషన్ సెంటర్ కు విచ్చేసి ఉచిత వైద్య సేవలు పొందవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత, ప్యానల్ లాయర్లు తిరుపతయ్య, కృష్ణయ్య, ఎం.డి నిరంజన్ బాబా, మరియు పారా లీగల్ వాలంటీర్లు బంకల రవీందర్, శివప్రసాద్, నాగరాజు మరియు పంచాయతీ సెక్రెటరీ లక్ష్మి, గ్రామ పెద్దలు రాములు, తిరుపతయ్య పాల్గొన్నారు.

# సమాజ ప్రగతిలో యువత ముందుండాలి ఉండాలి

**- డా. అడ్డాల.**

కాకినాడ, జూలై 9 (నిజం ప్రతినిధి) యువత తమ ప్రతిభకు పదును పెట్టి సమాజం దృష్టిలో ఆలోచిస్తూ నైతిక విలువలతో క్రియాశీలక పాత్ర పోషించాలని కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్టు మరియు కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థుల దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడారు. క్లబ్బులు, పబ్బులు, సినిమాలు, షికార్లు, సెల్ ఫోన్, ఇంటర్నెట్ తదితర వాటికి బందీ కాకుండా చక్కగా చదువుకుంటూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని అన్నారు. నిరాశ నిస్పృహలకు లోను కారాదని, కష్టాలకు, వైఫల్యాలకు కృంగిపోరాదని అన్నారు. తల్లిదండ్రులు రాత్రింబవళ్లు కష్టపడి పైసా పైసా సంపాదించి పిల్లలను చదివిస్తున్నారు కాబట్టి వారికి అపకీర్తి తేరాదని అన్నారు. తాత్కాలిక ఆకర్షణ, ఆనందం కోసం విద్యార్థులు బంగారు జీవితాన్ని పాడు చేసుకోకుండా ముందుకు సాగాలని అన్నారు. అవకాశం ఉన్న మేరకు మంచి పనులు చేయడానికి ప్రయత్నించాలని డాక్టర్ అడ్డాల తెలిపారు. తొలుతగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న , బుద్ధ రాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాద ఘటనపై రోడ్డుపై బైఠాయించి గ్రామస్తుల ధర్నా

మాడ్గుల జులై 09 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి చెందిన దుబ్బ రవికాంత్ (28) మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇబ్రహీంపట్నం ఆర్టీసీ బస్సు అతివేగంగా అజాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ మండల కేంద్రాల్లోని సెంట్ మేరీస్ హై స్కూల్ వద్ద మోటార్ సైకిల్ ను ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై బుధవారం మృతుని కుటుంబ సభ్యులు బంధువులు,గ్రామస్తులు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించి అజాగ్రత్తగా,అతివేగంగా డ్రైవింగ్ చేసిన బస్ డ్రైవర్ పై కఠినమైన శిక్ష విధించి మృతుని కుటుంబాని ప్రభుత్వపరంగా కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు మృతుని



కుటుంబాన్ని పరామర్శించారు.ఈ ధర్నాలో మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# మెగా పీటీఎం కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రి పాల్గొని విజయవంతం చేయాలి..

## - జిల్లా కలెక్టర్ షణ్మోహన్




కాకినాడ, జూలై 9 (నిజం ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 10న జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ యాజమాన్యాలోని పాఠశాలలో, జూనియర్ కళాశాలు, సాంకేతిక విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్న మెగా తల్లిదండ్రుల – ఉపాధ్యాయుల సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో మెగా పీటీఎం2.0 కార్యక్రమం, ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, జాతీయ జూనియర్ ఉమెన్ హాకీ ఛాంపియన్షిప్ (అండర్-19), కు సంబంధించి జిల్లా అధికార యంత్రంగా నుంచి చేస్తున్న ఏర్పాట్ల వివరాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పాత్రికేయులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని 1260 ప్రభుత్వ, 596 ప్రైవేటు, 20 ఎయిడెడ్ వెరసి 1876 పాఠశాలల్లో 2,78,932 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. అదేవిధంగా 141 ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలు, సాంకేతిక విద్య సంస్థల్లో 45,344 మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరందరి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని ఉత్సవ స్థాయిలో నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు, పేరెంట్ టీచర్ అసోసియేషన్లు, ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాలను నియోజకవర్గం ప్రత్యేక అధికారులు, మండల అధికారులు విద్యాశాఖ అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. మెగా పీటీఎం నిర్వహణ నిమిత్తం కాకినాడ కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని 9వ తేదీ నాటికే అన్ని సన్నాహక ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మెగా పీటీఎం 2.0 కార్యక్రమం సంబంధించి ఇప్పటికే జిల్లావ్యాప్తంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఆహ్వానాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి యొక్క విద్యా, వికాస ప్రగతితో పాటు ఆరోగ్యం పరిస్థితిని తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రాముఖ్యంగా పచ్చదనం, పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఏక్ పేడ్ మా కేం నామ్ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తమ తల్లికి గుర్తుగా ఒక మొక్కను నాటి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. మెగా పీటీఎం కార్యక్రమం వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

# కొమరిపాలెంగ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు

## - పాల్గొన్న టిడిపి యువ నాయకులు నల్లమిల్లి మనోజ్

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జులై 09తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలు మండలం కొమరిపాలెంగ్రామ%శీ%లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం అయిన సందర్భంగా "సుపరిపాలనలో తొలి అడుగు" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికి మనోజ్ వెళ్లి ఈ ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు వివరించి వాటిని తెలిపే విధంగా కరపత్రాలను ముద్రించి ప్రజలకు అందజేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి తర్వాత అనపర్తి నియోజకవర్గంలో జరిగినటువంటి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల ద్వారా పొందిన లబ్ది మొత్తం రూ. 160.3 కోట్ల 3 లక్షలు, రైల్వే శాఖ నుండి 292 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు ద్వారా పొందిన లబ్ది మొత్తంగా 452.2 కోట్ల రూపాయలు అని తెలియజేశారు.అలానే ఈ ఏడాది కాలంలో కొమరపాలెం గ్రామంలో 5 కోట్ల 47 లక్షల రూపాయలు అభివృద్ధి,




సంక్షేమ కార్యక్రమాలు ద్వారా లబ్ధి చేకూరిందని తెలిపారు. 11సంవత్సరాలకాలంలో ప్రధాని మోదీ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో అనపర్తి నియోజకవర్గంనీ మరింత అభివృద్ధి పథంలో తీసుకుపోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మనోజ్ తెలియజేశారు.ఈ కార్యక్రమ%శీ%లో బిక్కవోలు మండల ఎన్డీఏ నాయకులు, కొమరిపాలెం గ్రామ ఎన్డీఏనాయకులు, కార్యకర్తలు,తెలుగు మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి అధికారులు భాధ్యతగా విధులు నిర్వహించాలి

## - శిక్షణా కార్యక్రమములో ఆర్డీవో ఎస్.మల్లిబాబు వెల్లడి



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 9 :-భారత ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజక వర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేసన్ అధికారి మరియు ఆర్డీవో ఎస్. మల్లిబాబు, కాకినాడ ఆర్డీవో కార్యాలయములో బూత్ స్థాయి అధికారుల వారం రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంబించారు.కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో గల 264 పోలింగు స్టేషన్ కేంద్రములు కలవని బూత్ స్థాయి అధికారులు ఎన్నికల సంఘం ఆదేశముల మేరకు క్షేత్ర స్థాయి లో ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ప్రతి బూత్ స్థాయి అధికారులు ఫారం 6, 6ఎ,7 మరియు 8 లో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు సహాయ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తరపున దరఖాస్తుదారుల నుండి క్లెయిమ్లు మరియు అభ్యంతరాలను సేకరించడం, క్లెయిమ్లు మరియు అభ్యంతరాలకు సంబంధించి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడానికి మరియు క్షేత్ర స్థాయి సందర్శన తర్వాత, దాని నివేదికను ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి సమర్పించడం, ఇంటింటికీ తిరిగి సందర్శించి, బదిలీ చేయబడిన, మారిన, వలస వచ్చిన, చనిపోయిన ఓటర్లను తనిఖీ చేయడం, తనకు కేటాయించిన పార్ట్ కు సంబంధించిన ఓటర్ల జాబితాలను తరచుగా సందర్శించడం మరియు స్థానిక ప్రజలతో, ముఖ్యంగా పెద్దలతో మరియు స్థానిక ఎన్నికైన ప్రతినిధులతో సంభాషించడం, ఓటరు జాబితాలో చనిపోయిన, మార్పిడి చేయబడిన, నకిలీ ఓటర్ల పేర్లను తొలగించుటకు గుర్తించడం, సంబంధిత రాష్ట్రంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లతో ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించడం మరియు దిద్దుబాట్లు మొదలైన వాటిని గుర్తించడం, పోస్టాఫీసు నుండి తిరిగి వచ్చిన ఎన్నిక్ల గుర్తింపు కార్డులను పంపిణీ చేయడం, జాబితా నుండి పేర్ల తొలగింపుపై అభ్యంతరాలు స్వీకరించబడిన ఓటర్లకు నోటీసు జారీ చేయడం, నివేదికలు, ఫారం లను ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి కిసమర్పించవలెనని ఎన్నికల సంఘం కు ఆదేశములకు అనుగుణం గా విధులు నిర్వహించాలని సూచించియున్నారు. ఈ యొక్క శిక్షణా కార్యక్రమం లో జిల్లా నోడల్ అధికారి, దేవాదాయ దర్మాదయ శాఖ, డిప్యూటీ కలక్టరు భారతి, కాకినాడ రూరల్ తహాశీల్దార్ ఎస్.ఎల్.ఎన్.కుమారి, డిప్యూటీ తాహసిల్దార్ సురేశ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కోళ్ల పందెం రాయుళ్లు పట్టివేత...



## – భారీగా నగదు స్వాధీనం.

నేరేడుచర్ల జూలై 9 (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలం కందుల వారి గూడెం గ్రామ శివారులో ఐదుగురు వ్యక్తులు కోళ్ల పందాలు నిర్వహిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు నేరేడుచర్ల ఎస్సై తన సిబ్బందితో కలిసి దాడి చేసి కోళ్ల పందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుబడి చేసి, వారి వద్ద నుండి రెండు కోళ్లు 10,000/వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకోనైనది. ఒక వ్యక్తి పరారీలో ఉన్నారు. ఇట్టి అయిదుగులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది. %ూ% రవీందర్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నేరేడుచర్ల పిఎస్.వారు సమావేశంలో తెలిపారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల (నిజం చెపుతాం )కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం సంగు పాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన





అభివృద్ధి,పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని,వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్, బాపట్ల మార్క్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి , పిట్టలవానిపాలెం మండల అధ్యక్షుడు అఫ్జల్, గ్రామ పార్టీ అద్యక్షుడు కడియాల వర ప్రసాదరావు,క్లస్టర్ ఇన్ ఛార్జ్ వెంకటపతిరాజు , సీనియర్ నాయకులు లోకయ్య,గ్లోరి యానెట్ , కూచిపూడి ఝాన్సీ రాణి మరియు క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్ ఛార్జ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికులు, కర్శకులు శ్రేయస్సు కోసమే సిఐటియు




నిజం పత్రిక స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా):కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె ప్రదర్శన సదస్సు జరిగింది. సార్వత్రిక సమ్మె సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శన సదస్సు నిర్వహించారు. మొదటగా పెదపూడి మండల పరిషత్ కార్యాలయం నుండి మార్కెట్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. మార్కెట్ సెంటర్ వద్ద గల రామాలయంలో బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఎం రాజేశ్వరి అధ్యక్షత వహించారు.. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే సత్తిరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.. ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు దేశంలో 1991 తర్వాత 22 సమ్మెలు జరిగాయి. ఈరోజు జరుగుతున్న సమ్మె 23వది. దేశవ్యాప్తంగా కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు అన్నారు. ఈ సమ్మెకు మద్దతుగా ఉపాధ్యాయ సంఘాలు పెన్షన్ సంఘాలు మద్దతు తెలియజేశాయి అన్నారు. కార్మికులకు ఒకే విధంగా భావించి నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని ఆయన కోరారు.ఏ కార్మికుడికైనా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రైతుల పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ప్రదేశం రాష్ట్ర కౌన్సిలర్ సమంగి శ్రీరాములు మాట్లాడుతూ విద్యా కార్పొరేటీకరణ విధానాలను వ్యతిరేకలించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెద్దిరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పిఆర్సి అమలు జరిపి ఐ ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు వానపల్లి శివ మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, వర్కర్ల అందరికీ సంక్షేమ పథకం అమలు చేయాలని కోరారు. అధ్యక్షులు రాజేశ్వరి మాట్లాడుతూ ఉద్యోగులపై పని భారం తగ్గించాలని, యాప్ ల సంఖ్య తగ్గించాలని, స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమలు జరపాలని, స్కీం వర్కర్లకు సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, పంచాయతీ వర్కర్లు, బిల్డింగ్ వర్కర్లు మొత్తం 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెక్టార్ లీడర్స్, ఆశా లీడర్స్, నాయకులు ఎండిఎం నాయకులు మొదలైనవారు పాల్గొన్నారు.



# పంచాయతీ పురోగతిపై శిక్షణ కార్యక్రమం

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జూలై 09 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలుమండల ప్రజా పరిషత్ బిక్కవోలు కార్యాలయంలో పంచాయతీ పురోగతి విషయం పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,ఏఎన్ఎం లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు పరిపాలన అధికారి మరియు మాస్టర్ ట్రైనీస్ అయిన ఎస్ సురేష్ పందలపాక 2 సచివాలయం మరియు జి అశోక్ గ్రేటు2 పంచాయతీ కార్యదర్శి రంగాపురం వారి ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని ఎంపీడీవో శ్రీనివాస్ తెలియజేశారు.






# విశ్రాంత ఉద్యోగులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం

మచిలీపట్నం, జూలై 9,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.మచిలీపట్నం లోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో బుధవారం విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం ను నిర్వహించారు.రాజమండ్రికి చెందిన గౌతమి నేత్రాలయం నేతృత్వంలో విశ్రాంత ఉద్యోగులకు కంటి పరీక్షలు చేసి పలు సూచనలు ఇచ్చారు.దాదాపు 20 మందికి ఈ నేత్ర పరీక్షలు నిర్వహించగా వీటిలో ఆరుగురు విశ్రాంత ఉద్యోగులకు శాస్త్ర చికిత్సలు అవర మవు తాయని గౌతమి నేత్రాలయం అప్టో మెట్రిస్ట్ కె.తిరుపతి రావు తెలిపారు.వీరికి రాజమండ్రి లోని గౌతమి నేత్రాయలయంలో త్వరలో శాస్త్ర చికిత్సలు చేస్తామని అన్నారు.విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కారుమూ రి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా తమ సభ్యుల కోసం ఉచితంగా నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.వృద్ధాప్యం కారణంగా దూరప్రయాణాలు చేసేందుకు ఎక్కువ శాతం మందికి ఇబ్బందిగా



వుంటుందన్న ఉద్దేశంతో అందరికీ అందుబాటులో ఉండేవిధంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.అందుకు గౌతమి నెత్రాలయం నిర్వహకులు చక్కటి సహకారం అందిస్తున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి శంకర రావు,సభ్యుడు బి. కె.దుర్గారావు,గౌతమి నేత్రా లయం ప్రోగ్రాం మేనేజర్ గోపి,తదితరులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారం కోసం మీడియేషన్ కార్యక్రమాలు

## ౧ జిల్లా ప్రధాన న్యాయమూర్తి

మచిలీపట్నం, జూలై 9,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.న్యాయస్థానాలలోనీ కేసులను సత్వరమే పరిష్కరించడం కోసం దేశవ్యాప్తంగా మీడియేషయన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోపి పేర్కొన్నారు.జిల్లాలోని 64 మంది మీడియేటర్లకు ఒక రోజు ప్రత్యేక శిక్షణా తరగతులు విజయవాడలో నిర్వహించారు.ఈ సందర్భంగా జి.గోపి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 90 రోజుల్లో కేసులను వెనువెంటనే పరిష్కరించే దిశగా కార్యక్రమాన్ని చేపట్టి నట్లు తెలిపారు.జాతి పునర్నిర్మాణంకోసం అందరం దిద్దుబాటు చేపట్టాలని కోరారు.దేశవ్యాప్తంగా ఉన్న న్యాయస్థానాలలో 10,20,30 సంవత్సరాల పై బడిన కేసులు పెండింగ్ లో వున్నాయని అన్నారు.వీటిని ఎంత తొందరగా పరిష్కరించ కలిగితే అన్ని విధాలుగా మంచి జరుగు తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు లం కిశెట్టి బాలాజీఅడపామురలి,జి.ప్రభాకరరావు,జి.నాగేంద్రం,జి.శ్రీనివాస్, ఎస్.రమాదేవి,తదితరులు పాల్గొన్నారు.

